PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 162 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- సోమవారం 09 జూన్ 2025

## మంత్రి తుమ్మలకు ఈటల స్ట్రాంగ్ కౌంటర్



2లో

## చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో విషాదం



2లో

# తెలంగాణ కేబినెట్‌లోకి

# ముగ్గురు మంత్రులు..

## - రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం పూర్తి



**హైదరాబాద్,8(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై 17 నెలలుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్తగా ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఆదివారం నాడు జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణం చేయించారు. ప్రస్తుత మంత్రివర్గంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు 12 మంది మంత్రులుగా కొనసాగుతున్నారు. మరో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటిలో ఇవాళ ముగ్గురిని భర్తీ చేశారు. మార్పు చేర్పులతో ఐదు బెర్తులు పూరించాలని తొలుత భావించినా, సామాజిక వర్గ సమీకరణాల నేపథ్యంలో ఇప్పుడు ముగ్గురి పేర్లకు ఆమోదం లభించినట్లు తెలిసింది.

**ఉత్కంఠత తర్వాత వివేక్‌కు చోటు!**

మంత్రివర్గ విస్తరణలో మొదట్నుంచి జి.వివేక్ వెంకటస్వామి పేరు వినిపిస్తూనే ఉంది. అయితే శనివారం ఉదయం అనూహ్యంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. వివేక్ కుటుంబం నుంచి ఇప్పటికే ముగ్గురికి పదవులు ఇవ్వడంతో మళ్లీ వారికే ఇస్తే ప్రజల్లోకి ప్రతికూల సంకేతాలు వెళ్తాయని పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్ మిగతావి 2లో



## దేశంలో కరోనా పంజా..!

### - 6వేల మార్క్‌ని దాటిన యాక్టివ్ కేసులు..!

**న్యూఢిల్లీ,8(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6వేల మార్క్‌ని దాటింది. గత 24గంటల్లో ఆరుగురు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 1950 కేసులున్నాయి. గత 24 గంటల్లో 144 కేసులు పెరిగాయి. ఆ తర్వాత గుజరాత్ రెండోస్థానంలో ఉన్నది. ఈ రాష్ట్రంలో మిగతావి 2లో


## మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి

# కేసీఆర్ నివాళులు..

### - ఉద్వేగానికి లోనైన బీఆర్ఎస్ అధినేత



**హైదరాబాద్,8(పిసిడబ్ల్యూ న్యూస్):**సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. మాగంటి గోపీనాథ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం గోపీనాథ్ భార్య, పిల్లలను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. గోపీనాథ్ కుమారుడు వాత్యల్సనాథ్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. కష్టకాలంలో వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని చూసి కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. మాగంటి కుమారుడిని పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు.కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు కే ఆర్ సురేశ్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం మిగతావి 2లో



## తమిళంలో మాట్లాడలేకపోయానంటూ క్షమాపణలు చెప్పిన అమిత్ షా..!

**న్యూఢిల్లీ,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):**వచ్చే ఏడాది జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించబోతున్నారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. మధురైలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏఐఏడీఎంకే కలిసి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని జోష్యం చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో సైతం ఎన్డీయే ప్రభుత్వం మిగతావి 2లో

## ఇంతమంది గవర్నర్లను ఒకే వేదికపై చూడటం అరుదు: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ స్కూల్ లో చదివానని.. కాలేజీ ఎపి సిఎం చంద్రబాబు నాయుడు దగ్గర చేశానని తెలిపారు. ఉద్యోగం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లో 'ప్రజల కథే నా ఆత్మకథ' బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలతో అనుబంధాన్ని ఆత్మకథ పుస్తకం లో దత్తాత్రేయ పంచుకున్నారని చెప్పారు. పదవు లున్నా లేకున్నా వాజ్ పేయిరీ, దత్తాత్రేయకు గౌరవం తగ్గలేదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. దత్తాత్రేయ ఏ రోజు ప్రజలతో సంబంధాలు కోల్పోలేదని, ఇంతమంది గవర్నర్లను ఒకే వేదికపై చూడటం అరుదని అన్నారు. పేదలకు కష్టాలుంటే గుర్తేచ్చే నేతలు పిజెఆర్, దత్తాత్రేయ అని తెలియజేశారు. గౌలిగూడ గల్లీ నుంచి హరియాణా గవర్నర్ గా దత్తాత్రేయ ఎదిగారని ప్రశంసించారు. దత్తాత్రేయ, బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు



## తెలంగాణలో మూడురోజులు మోస్తరు వర్షాలు..

**హైదరాబాద్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు మిగతావి 2లో

## దత్తాత్రేయుది పేరుకు

# హిందుత్వం

### - మతం భారతీయం: చంద్రబాబు



**హైదరాబాద్, 8(పిసిడబ్ల్యూ న్యూస్):**హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయది పేరుకు హిందుత్వం మతం భారతీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలయ్ బలయ్ అంటే జ్ఞాపకం వచ్చేది దత్తాత్రేయ అని అభివర్ణించారుదత్తాత్రేయ కోరుకున్నది జనహితం ఆయనది లౌకికవాదమని కొనియాడారు. లేఖలు రాయడంలో దత్తాత్రేయ అంబాసిడర్‌గా నిలిచారని సీఎం ప్రశంసించారు. హైదరాబాద్‌లోని మిగతావి 2లో

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు మాజీ మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సోమవారం నాడు కాళేశ్వరం కమిషన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు హాజరై వాగ్మూలం ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిల నిర్మాణాలపై మిగతావి 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### - అమెరికా నుంచి హైదరాబాద్‌కు ప్రభాకర్ రావు



**హైదరాబాద్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ సంచలనం సృష్టి ంచిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసు కుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో ప్రదాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మిగతావి 2లో

## మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి కేసీఆర్ నివాళులు..

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, పువ్వాడ అజయ్, భాస్కర్ రావు, పద్మారావు గౌడ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పార్టీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి తదితర పార్టీ నేతలు మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్ ఆదివారం ఉదయం 5.45 గంటలకు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో తుదిశ్వాస విడిచారు. గురువారం సాయంత్రం (ఈ నెల 5న) తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్‌ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించారు. అప్పటి నుంచి హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.. అపస్మారక స్థితి నుంచి ఆయన బయటపడలేదు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆయన భౌతిక కాయాన్ని మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.

## తెలంగాణలో మూడురోజులు మోస్తరు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

పడుతాయని చెప్పింది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, వనపర్తి, జోగులాంబ, వరంగల్‌తో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు మాజీ మంత్రి హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్, హరీష్ రావులతో పాటు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. 5న మాజీ సిఎం కెసిఆర్ హాజరుకావాల్సి ఉండగా, వాయిదాను కోరుతూ తాను ఈనెల 11వ తేదీన కమిషన్ ముందు హాజరవుతారని కమిషన్‌కు తెలియజేశారు. మాజీ ఆర్థిక శాఖ మంత్రి, ప్రస్తుత బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఈనెల 6వ తేదీన కమిషన్ ముందు హాజరయ్యారు. జస్టిస్ పి.సి ఘోష్ అడిగిన ప్రశ్నలకు ఈటల రాజేందర్ సమాధానాలు ఇచ్చారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు ఈటల రాజేందర్‌ను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. ఆతర్వాత తాను క్రాస్ ఎగ్జామినల్ లో ఇచ్చిన వాగ్మూలాన్ని ధృవీకరిస్తూ నోట్స్‌పై సంతకాలు చేసి వెళ్ళిపోయారు. 11 బుధవారం నాడు మాజీ ముఖ్యమంత్రి జస్టిస్ పిసి ఘోష్ విచారణకు హాజరుకానున్నారు.

## చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో విషాదం

**హైదరాబాద్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆస్తమా బాధితులు ఈ మందు కోసం వచ్చారు. అయితే ఈ చేప ముందు పంపిణీ కార్యక్రమంలో విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా నుంచి చేప మందుకోసం వచ్చిన సత్యనారాయణ (75) అనే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. చేప మందు కోసం క్యూలైన్‌లో నిలుచున్న సత్య నారాయణకు గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వైద్యులు పరీక్షించి వెంటనే సిపిఆర్ చేసినప్పటికీ ఆయన ప్రాణాలు కాపాడలేకపోయారు. దీంతో అక్కడ విషాదఛాయలు అలుముకున్నాయి.



## తెలంగాణ కేబినెట్‌లోకి ముగ్గురు మంత్రులు..

(మొదటి పేజీ తరువాయి)

అభ్యంతరం వ్యక్తంచేసినట్టు తెలిసింది. దీంతో గడ్డం ప్రసాద్ పేరు తెరపైకి వచ్చింది. తనకు అవకాశం ఇవ్వకుంటే ప్రత్నామ్నాయం చూసుకోవాల్సి వస్తుందని వివేక్ హెచ్చరించినట్టు తెలిసింది. మీడియాతోపాటు ఆర్థికంగా బలంగా ఉన్న ఆయన కుటుంబాన్ని వదులుకోవడం ఇష్టంలేని అధిష్ఠానం మధ్యేమార్గంగా వివేక్‌కు స్పీకర్ పదవి ఆఫర్ చేసినట్టు సమాచారం. అయితే, తనకు మంత్రి పదవి తప్ప మరేమీ వద్దని ఆయన కరాఖండిగా చెప్పినట్టు తెలిసింది. దీంతో ఆయనే మంత్రి పదవిని ఖరారు చేశారు.

**బీసీ కోటాలో వాకిటి.. మాదిగ సామాజికవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్**

బీసీ సామాజిక వర్గం నుంచి ఒకరికి అవకాశం ఉన్న నేపథ్యంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దాదాపు ఖరారైనట్టు తెలిసింది. అసలైన మాదిగలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర రాజనర్సింహ మంత్రివర్గంలో ఉన్నారు. మాదిగ ఎమ్మెల్యేలంతా శనివారం మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. మీనాక్షి నటరాజన్‌తోనూ మాట్లాడినట్టు తెలిసింది. నాలుగో బెర్తు నింపితే కచ్చితంగా మాదిగలకు అవకాశం ఇస్తామని వారు హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారు.

## దేశంలో కరోనా పంజా..!

(మొదటి పేజీ తరువాయి)

822 కేసులు ఉండగా.. ఢిల్లీలో 686, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఉత్తరప్రదేశ్‌లో 219, తమిళనాడులో 194, రాజస్థాన్‌లో 132, హర్యానాలో 102 కరోనా కేసులు గుర్తించారు. 24 గంటల్లో కేరళలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు 51 సంవత్సరాల వయసు ఉండగా.. మరొకరికి 64, మూడో వ్యక్తికి 92 సంవత్సరాలు. ఈ ముగ్గురు ఇప్పటికే పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే, కర్నాటకలోనూ ఇద్దరు కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయారు.వీరికి సైతం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.. తమిళనాడులో 42 ఏళ్ల వ్యక్తి కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. గత 48 గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు దాటాయి. ఓ వైపు కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సౌకర్యాల స్థాయి సంసిద్ధతను తనిఖీ చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నది. ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించేందుకు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత్‌లో 6,133 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా కేసులు తేలికపాటివి లక్షనాలు ఉన్నాయని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు సంభవించాయి.

## తమిళంలో మాట్లాడలేకపోయానంటూ క్షమాపణలు చెప్పిన అమిత్ షా..!

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడుతుందన్నారు. తమిళనాడు ప్రజలు మార్పును కోరుకుంటున్నారని.. బీజేపీ కార్యకర్తలు పార్టీని గెలిపించేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని షా పేర్కొన్నారు. అమిత్ షా డీఎంకేను ఓడించలేరని ఎంకే స్టాలిన్ అంటున్నారని.. ఆయన చెప్పింది నిజమేనని.. ఆయనను తాను ఓడించలేనని.. తమిళ ప్రజలు ఓడిస్తారన్నారు. ఈ సందర్భంగా రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలపై కేంద్ర హోంమంత్రి సమీక్షించారు. రాష్ట్ర నాయకులతో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.తమిళనాడు ప్రజలు డీఎంకే ప్రభుత్వ అవినీతితో విసిగిపోయారని.. బీజేపీ కార్యకర్తలు ప్రతి వీధి, పరిసరాలు, ఇంటింటికి చేరుకుని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తారని ఎక్స్‌పోస్ట్‌లో పేర్కొన్నారు. గత పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం తమిళనాడుకు రూ.6.80లక్షల కోట్లు ఇచ్చిందని షా పేర్కొన్నారు. అయినా రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందని స్టాలిన్ అడుగుతున్నారన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారో లేదో చెప్పాలని స్టాలిన్‌ను డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణానికి సమానమైన డబ్బుతో తమిళనాడులోని ప్రతి పాఠశాలలో కనీసం రెండు తరగతి గదులు నిర్మించి ఉండవచ్చన్నారు. ఇదిలా ఉండగా.. అమిత్ షా అంతకు ముందు మీనాక్షి అమ్మవారి ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి షా మాట్లాడుతూ.. తమిళంలో మాట్లాడలేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. భారతదేశంలోని గొప్ప భాషల్లో ఒకటైన తమిళంలో తాను మాట్లాడలేనని.. అందుకు పార్టీ కార్యకర్తలకు క్షమాపణలు చెబుతున్నానన్నారు.

## గోదావరిలో గల్లంతైన ఆరుగురి మృతదేహాలు వెలికితీత

**● తల్లిదండ్రులకు అప్పగింత ● ఒకే చోట ముగ్గురి అంత్యక్రియలు**

**మహదేవపూర్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ గోదావరి నదిలో శనివారం సాయంత్రం గల్లంతైన ఆరుగురు యువకుల మృతదేహాలను ఆదివారం వెలికితీశారు. శనివారం రాత్రి వరకు సింగరేణి ఎన్‌డిఆర్‌ఎఫ్, స్థానిక జాలర్లు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో.. ఆదివారం ఉదయం మళ్లీ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ రహమాన్‌రెడ్డి ఆధ్వర్యంలో గాలించారు. మధ్యాహ్నం లోపు ఆరుగురి మృతదేహాలను వెలికి తీశారు. మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించాక మృతదేహాలను సీఐ రామచంద్రరావు, ఎస్ఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు. మృతులు పట్టి మధుసూదన్, శివమనోజ్, తొగరి అక్షిత్, కర్నాల సాగర్ అంబటిపెల్లికి చెందిన వారు. మిగతా ఇద్దరు మహముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన పాండు అలియాస్ రామ్‌చరణ్, స్తంభంపెల్లికి చెందిన రాహుల్. అంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి వెంకటస్వామి కుమారులు ఇద్దరు మధుసూదన్, శివమనోజ్, అతని చెల్లి కుమారుడు రక్షిత్ మృతదేహాలకు ఒకేచోట అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.పెండ్లికి వెళ్లి..మృతిచెందిన వారంతా విద్యార్థులు. బంధువుల పెండ్లికి హాజరయ్యారు. ఆ తర్వాత మేడిగడ్డ గోదావరి నదిలోకి స్నానానికి వెళ్లారు. వీరందరినీ పట్టి వెంకటస్వామినే ఆటోలో తీసుకెళ్లాడు. గోదావరి నది లోతులోకి వెళ్లి స్నానం చేస్తుండగా తనకళ్ల ఎదుట ఇద్దరు కొడుకులతోపాటు చెల్లి కొడుకు, మరో ముగ్గురు గోదావరిలో మునిగి గల్లంతు కావడాన్ని చూసిన వెంకటస్వామి గుండెలు బాదుకున్నాడు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

(మొదటి పేజీ తరువాయి)



మాజీ చీఫ్ ప్రభాకర్ రావు..ఎట్టకేలకు అమెరికా నుంచి హైదారాబాద్ కు వస్తున్నాడు. రెండు రోజుల క్రితమే ప్రభాకర్ రావుకు ఇండియన్ ఎంబసీ ట్రావెల్ పర్మిట్ ఇచ్చింది. మరికొన్ని గంటల్లో ప్రభాకర్ రావు హైదరాబాద్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. సోమవారం సిట్ ఎదుట విచారణకు ప్రభాకర్ రావు హాజరుకానున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి కావడంతో ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయాడు. అప్పటినుంచి తిరిగి ఇండియాకు రప్పించేందుకు హైదరాబాద్ పోలీసులు తీవ్రంగా శ్రమించారు. కేంద్రం సహకారంతో ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు కూడా ఇచ్చారు. ఎట్టకేలకు ప్రభాకర్ రావు హైదరాబాద్ కు వస్తుండటంతో ఈ కేసులో ఎలా టర్న్ అవుతుదోనని ఆసక్తి నెలకొంది.

## దత్తాత్రేయది పేరుకు హిందుత్వం

(మొదటి పేజీ తరువాయి)

శిల్పకళా వేదికలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకా విష్కరణ కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగిం ది. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దత్తాత్రేయ పుస్తకం రచించారు. ఈ కార్యక్రమా నికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్ర బాబు, రేవంత్‌రెడ్డి, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిషన్‌రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, ఏపీ గవర్నర్ నజీర్, ఏపీ మంత్రి సత్యకుమార్, పలు రాష్ట్రాల గవర్నర్లు, పలువురు కేంద్రమంత్రులు హాజర య్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ,జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం దత్తాత్రేయ అని అన్నారు. దత్తాత్రేయను దత్తన్న అని అభిమానంగా పిలుచుకుంటారన్నారు. సాధారణ కార్యకర్త నుంచి జాతీయ నేతగా ఎదిగారని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, సంఘర్షణలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. "దత్తాత్రేయ కోరుకుంది జనహితం.. ఆయనది లౌకిక వాదం. ఆయన పాటించేది మత సామరస్యం. 'అలయ్ బలయ్' పేరుతో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తెచ్చారు. అందరినీ కలిపేందుకు వేదిక రూపొందించారు. ఆయనకు విరోధులు ఎవరూ ఉండరు. ఆయనకు ఏ రాజకీయ పార్టీ అనే వ్యత్యాసం ఉండదు. దత్తాత్రేయది ఆదర్శ రాజకీయ జీవితం. ప్రజాసమస్యలపై ప్రభుత్వాలు, సీఎంలకు లేఖలు రాశారు. లేఖలు రాయడంలో అంబాసిడర్‌గా నిలిచారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేశారు. ఉత్తర, దక్షిణ భారత్ ప్రజలతో ఆయన మమేకమయ్యారు" అని చంద్రబాబు తెలిపారు


**రాజకీయాల్లో నీతి, నిజాయితీ: సిద్ధాంతాలు ముఖ్యం: వెంకయ్య**

బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ పుస్తకావిష్కరణలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ రచించారని తెలిపారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ సిద్ధాంతాలు ముఖ్యమని ఉద్ఘాటించారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు. రాజకీయ విమర్శలు సంస్కారవంతంగా ఉండాలని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే వారికి ఎన్నికల్లో సరైన జవాబివ్వాలని వెంకయ్యనాయుడు తెలిపారు.

## మంత్రివర్గ విస్తరణలో టిపిసిసి చీఫ్ మహేష్ గౌడ్ కీలక పాత్ర

**హైదరాబాద్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక పాత్ర పోషించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం దక్కేందుకు ఆయన చేసిన కృషి ఫలితంగా బిసి నుంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎస్సి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు వివేక్, అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రివర్గంలో చోటటు దక్కింది. ఎస్టీ వర్గానికి చెందిన రామచంద్రు నాయక్ కి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా అవకాశం లభించింది. మహేష్ కుమార్ గౌడ్ చేసిన ముఖ్య సూచనలను కాంగ్రెస్ అధిష్టానం పరిగణనలోకి తీసుకుని, సామాజిక న్యాయానికి మద్దతుగా నిర్ణయం తీసుకుంది. బిసి, ఎస్సి, ఎస్టి వర్గాల నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలన్న దిశగా పార్టీ హైకమాండ్‌ను ఒప్పించడంలో మహేష్ సఫలమైన తీరు ప్రశంసనీయం. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్న దృఢ సంకల్పంతో ఆయన పనిచేస్తున్నారు. కాంగ్రెసు పార్టీ సామాజిక సమతుల్యతకు కట్టుబడి పనిచేస్తున్నదన్న విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి రుజువు చేసింది.

## మంత్రి తుమ్మలకు ఈటల స్ట్రాంగ్ కౌంటర్



**హైదరాబాద్,జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కాపాడాల్సిన అవసరం తనకు లేదని బీజేపీ నేత, తెలంగాణ మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన ఈటల.. కేసీఆర్ ను రక్షించేందుకే వాస్తవాలను దాచిపెట్టారన్న ఆరోపణలపై మాజీ మంత్రి స్పందించారు.హైదరాబాద్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినపుడు ఆర్థిక మంత్రిగా ఉన్నానని, ఆ సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటిలో తన పాత్రను కమిషన్ ముందు వెల్లడించినట్లు చెప్పారు.ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ నేతలు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గ ఉప సంఘం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టే లేదని తెలిపారు. కాళేశ్వరంలోని అనేక ప్రాజెక్టుల రీడిజైనింగ్ను కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. త్వరలోనే అన్ని జీవోలు, సబ్ కమిటీ నిర్ణయాలు, సూచనలు బయటపెడతా అని చెప్పారు.మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై..కాళేశ్వరం ప్రాజెక్టు అంశం అసలు కేబినెట్ ముందుకే రాలేదంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఈటల రాజేందర్ కొట్టిపారేశారు. కేబినెట్లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏదీ జరగదని గుర్తుచేశారు. అలాంటిది కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ చర్చించలేదనడం సరికాదని అన్నారు. ప్రాజెక్టు విషయంలో తీసుకున్న ప్రతీ నిర్ణయంపై కేసీఆర్ అందరితో సంతకాలు తీసుకున్నారని చెప్పారు. ఈ విషయం అప్పటి మంత్రులు తుమ్మల, జూపల్లి, కడియం శ్రీహరిలకు కూడా తెలుసని అన్నారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

# ప్రజలు మోదీ పాలనే కావాలని కోరుకుంటున్నారు..

- ఒకే దేశం,ఒకే ఎన్నిక బీజేపీతోనే సాధ్యం.
- రాష్ట్రంలో గత ప్రభుత్వ మద్యంతో మగవారిని ముంచితే... ప్రస్తుతం ఫ్రీ బస్సు పేరా ఆడవారిని తిరుగుబోతులు చేస్తున్నారు...
- రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులతో కాదు..
- నియోజకవర్గ అధికార ప్రతినిధి దోమల మహేష్.




**బయ్యారం, జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలోనే మార్పు సాధ్యమవుతుందని నియోజకవర్గం అధికార ప్రతినిధి దోమల మహేష్ అన్నారు.ఇప్పుడు 'ఒకే దేశం ఒకే ఎన్నిక కూడా మోదీతోనే సాధ్యమని ఉద్ఘాటించారు.వన్ నేషన్ వన్ ఎలక్షన్' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం బయ్యారం మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. "స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇంకా బ్రిటిష్ విధానాల్ని అవలంబిస్తున్నామని మోదీ తరచూ చెబుతుంటారు.ఈ క్రమంలో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'కు సంబంధించి ప్రజల్లో చైతన్యం నింపాలని,ఇదో ప్రజా ఉద్యమంలా మారాలని మోదీ చెబుతుంటారు.దేశంలో లోక్ సభ ఎన్నికలప్పుడు, మళ్లీ వివిధ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు మంత్రులు, నేతలు అక్కడకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల ప్రజల కోసం సమయం కేటాయించలేం. ఉపాధ్యాయులు కూడా ఎన్నికలు వచ్చినప్పుడల్లా మూడు నెలలపాటు శిక్షణ తీసుకుంటూ అదే పనిలో ఉంటున్నారు.దీనివల్ల ఎన్నో పనిగంటలు వృథా అవుతున్నాయి. ఒకేసారి ఎన్నికలు జరిగితే అనేక ప్రయోజనాలుంటాయి.మోదీ జీఎస్టీ తీసుకొచ్చారు.ఆర్టికల్ 370 రద్దు చేశారు.మోదీ హయాంలోనే త్రిపుల్ తలాక్ విధానం రద్దయింది.రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలులో ప్రతిపక్షాలు ఎంత రాద్ధాంతం చేశాయో అందరికీ తెలిసిందే.ఇప్పుడు ఆపరేషన్ సిందూర్లో వాటి విలువేంటో తెలుస్తోంది.భవిష్యత్తు తరాలకు మంచి చేయాలనేదే ఆయన లక్ష్యం. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' కూడా భవిష్యత్తు భారతం కోసమే. అందుకే మేధావులు అన్నివర్గాల వారు ఆలోచించాలని అని పేర్కొన్నారు.వన్నం రామారావు మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అమల్లోకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,ఉపాధ్యక్షులు,బొల్లి రామ్మూర్తి,జగ్రీపోతుల శ్రీనివాస్,కురియాల చంద్రయ్య,దాసరి క్రాంతి కుమార్,సీనియర్ నాయకులు వన్నం రామారావు,అడపు జై ప్రసాద్,దేరంగుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ మోకాళ్ళ విష్వేశ్వరరావు,మేడే ఉపేంద్ర,నద్దునూరి మంగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంత ఇంటి కల సాకారం

- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, జూన్ 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరుతోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని 8వ వార్డులోని సీతారాంపురం, 9వ వార్డు లోని బస్టాండ్ దగ్గర,13వ వార్డులోని సి ఎస్ ఐ కాలనీ లో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు..పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ. 5 లక్షలు అందజేయడం జరుగుతుంద న్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.

# తలసేమియా చిన్నారుల కోసం సంకల్పతో కలిసి నడుస్తాం

- బాలాజీ ఎస్టేట్స్ తరుపున తలసేమియా చిన్నారులను విమానం ఎక్కిస్తాం
- మందుల పంపిణీ కార్యక్రమంలో బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి
- చిన్నారుల్లో మానసికస్థైర్యం పెరగాలి
- టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహరావు





**ఖమ్మం, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తలసేమియా చిన్నారుల బాదలను చెప్తుంటే విన్నామని, కాని వారిని చూస్తే మనుసు చలించిపోతుందని బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహారావు పాల్గొని చిన్నారులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన సమయంలో ఒక్కసారి సూది గుచ్చి రక్తం తీస్తుంటే ఎంతో బాదవేసిందని, రక్తదాతలు సూది గుచ్చించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. అదే రక్తం ఎక్కించుకునేందుకు చిన్నారులు నెలకు రెండుమూడు సార్లు సూదులు గుచ్చించుకునేందుకు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో తనకు అర్థమవుతందన్నారు. ఆ భగవంతుడు తలసేమియా చిన్నారులకు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఇక నుండి తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు సంకల్ప సంస్థతో కలిసి నడుస్తామని అన్నారు. చిన్నారుల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. చిన్నారుల్లో ఆనందం చూసేందుకు సంకల్ప సంస్థ పదవ తరగతి పాస్ అయిన వారిని విమానం ఎక్కిస్తుందని విన్నామని, ఈ సారి తమ బాలాజీ ఎస్టేట్ తరుపున 50 మంది తలసేమియా చిన్నారులను విమానం ఎక్కించి వారి సంతోషంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి గిరి సింహారావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యంతో దైర్యంగా ఉండాలని అన్నారు. వ్యాది వలన చిన్నారులకు వచ్చిన ప్రమాదం లేదని, ఆ వ్యాదిని తలుచుకొని బాదపడడం వలన త్వరగా అనారోగ్యాలకు పాలై జీవితాలను కోల్పోతారని అన్నారు. చిన్నారులు సాధారణ జీవితం గడిపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రమం తప్పకుండా రక్తం ఎక్కించుకుంటూ, మందులు వాడాలని సూచించారు. సంకల్ప సంస్థ ఫౌండర్ పి.అనిత, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్ భాస్కర్, వంశీకిరీటి, ఉపేందర్, మధు, ప్రముఖ మీడియా ప్రతినిధి అడప నాగేందర్, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లలను పాఠశాలలో చేర్పించండి వారి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేయండి



## 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి




**ఖమ్మం జూన్ 8 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పొ? జయశంకర్ బడిబాట అనే పేరుతో ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి , ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం చే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జి.పి.యస్) - కూచవల్లాల్ , ఖమ్మం అర్బన్ , ఖమ్మం జిల్లాలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి హాజరై మాట్లాడారు . నాణ్యమైన విద్యకు , సంపూర్ణ వికాసానికి నిలయాలు మన ప్రభుత్వ విద్యాలయాలు అని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి అని ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన కూడా ఉంటుందని డివిజన్ లో ఉన్న ప్రజలకు , పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు . అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన , విశాలమైన తరగతి గదులలో విద్యాబోధన , ఆటలు , పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యా బోధన , వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ , ఉదయం రాగిజావతో అల్పాహారం , ఉచిత మధ్యాహ్న భోజన పథకం అమలు , రాష్ట్ర ప్రభుత్వం వారిచే మౌళిక వసతుల కల్పన , ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ , 2 జతల యూనిఫామ్స్ , దాతలచే విద్యార్థులందరికీ నోటుపుస్తకాల పంపిణీ వంటి సదా అవకాశాలు ఉంటాయి కాబట్టి మీ పిల్లలను బడిలో చేర్పించండి వారి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేయండి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం కట్ట వెంకటేశ్వర్లు , స్కూల్ టీచర్స్ డి పద్మాలత , కే సీత , కే రాంబాబు , బి సుకన్య , అంగన్వాడీ టీచర్స్ విజయ్ లక్ష్మి , సృజన , జానకి , ఏఎన్ఎం నాగమణి , డ్వాక్రా గ్రూప్ లీడర్ ఉమా తదితరులు పాల్గొన్నారు .



## మంత్రి అడ్లూరిని కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్

**హుజురాబాద్, జూన్ 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసిందని అన్నారు. రాష్ట్రంలోనైనా, దేశంలోనైనా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని మరోసారి రుజువైందని ఆయన అభిప్రాయపడ్డారు. నూతనంగా మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న వారందరికీ ఈ సందర్భంగా ప్రణవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, జూన్ 8(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని మంత్రి నివాసం నందు నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట టి-పిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, గడ్డం విష్ణువర్ధన్ తో పాటు తదితరులు ఉన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, జూన్ 8(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని మంత్రి నివాసం నందు నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, గడ్డం విష్ణువర్ధన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గంగాధర, జూన్ 8(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1995బి1996 బ్యాచ్ రుద్రారం జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ మేట్స్ హెడ్మాస్టర్ లక్ష్మారెడ్డి,డబీరోధీన్,రామ్ రెడ్డి,వెంకట నరసయ్య,స్టూడెంట్స్ గర్ల్స్ అండ్ బాయ్స్ పదో తరగతి మిత్రులందరికీ కలుసుకొని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నాము.





## అమీన్‌పూర్‌లో ముదిరాజ్ భవన్ నిర్మాణ భూమి పూజ నిర్వహించిన స్థానికులు

**- భూమి పూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామంలో ముదిరాజ్ భవన్ భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ మాట్లాడుతూ, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ముదిరాజ్ భవన్ వంటి అవసరమైన వసతులు ఎంతో అవసరం. ఈ భవన్ నిర్మాణం స్థానికుల సమాజాభివృద్ధికి తోడ్పడుతుంది అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దళిత విలేకరి రోశయ్య దాడిపై ఖండించిన బహుజన మేధావి డాక్టర్ వివేక్..



**కురవి, జూన్ 08 (పిసిడబ్ల్యూన్యూస్):** మండలంలో అయ్యగారి పల్లి చెరువు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న సమయంలో జర్నలిస్టు రోశయ్య తన శరవాణి ద్వారా చిత్రీకరిస్తున్న సమయంలో జర్నలిస్టు రోశయ్య పై దాడి చేయడమే కాకుండా జెసిబి తో తొక్కి చంపేస్తా అనడంపై బహుజన మేధావి డాక్టర్ వివేక్ మండిపడ్డాడు.. జర్నలిస్ట్ రోశయ్యతో ఫోన్ ద్వారా మాట్లాడిన బహుజన మేధావి డాక్టర్ వివేక్. జరిగిన సంఘటనపై రోశయ్య ను అడిగి తెలుసుకున్నారు. వృత్తి రీత్యా లో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న బండ్లను తన సేల్ ఫోన్ బంధించే క్రమంలో జర్నలిస్టు రోశయ్యపై పై దాడి చేయడం సరేనా పద్ధతి కాదన్నారు. నిజాలు నిర్ధారణ జరిగిన తర్వాత రోశయ్యపై దాడి చేసిన నిందితుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సంఘటనపై కురవి ఎస్ఐ గారితో మాట్లాడిన వివేక్, రోశయ్య పై దాడి చేసిన భూపాల్ రెడ్డి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తక్షణమే జర్నలిస్టు రోశయ్యకు క్షమాపణ చెప్పాలని బహుజన మేధావి డాక్టర్ వివేక్ డిమాండ్ చేశారు. లేనియెడల రోశయ్య కు న్యాయం జరిగే వరకు ఎలాంటి పోరాటానికైనా వెనకడుగు వేసే సమస్య లేదని తేల్చి చెప్పారు.

## సామాజిక న్యాయానికి దక్కిన గౌరవం

**- ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్**



**హనుమకొండ, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొలువులో సామాజిక వర్గానికి పెద్ద పీట వేసింది. ఆదివారం మంత్రివర్గ విస్తరణలో సామాజిక వర్గానికి చెందిన వివేక్ వెంకటస్వామి (మాల), అడ్లూరి లక్ష్మణ్ (మాదిగ)వాకిటి శ్రీహరి (ముదిరాజ్),అదేవిధంగాశాసనసభ ఉపసభాపతి రామచంద్రు నాయక్ (బంజారా)లకు అవకాశం కల్పించడం సామాజిక న్యాయానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో అన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.



## చెల్పూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జిలకు ఘన సన్మానం

**హుజురాబాద్, జూన్ 08(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మ్యాకం రమ్య, బత్తుల మానసలకు జూనియర్ సివిల్ జడ్జిలుగా నియమితులైన సందర్భంగా చెల్పూర్ గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన పౌర సన్మానం జరిగింది. పద్మశాలి ఆడపడుచులైన వీరిద్దరినీ చెల్పూర్ గ్రామ పద్మశాలి సంఘం గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు మార్త రవీందర్, గుండెటి మహదేవ్ గార్ల ఆధ్వర్యంలో గ్రామ పద్మశాలి కుల బాంధవులు అందరూ కలిసి సత్కరించారు. మ్యాకం రమ్య, బత్తుల మానసలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు సమ్మయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు పెండేమ్ సర్వేశ్వర్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, బొబ్బల సదాశివరెడ్డి (C.T.O), చెల్పూర్ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పూజారి బస్మంగీ శంకరయ్య, రాజగో పాల్, ఉమేష్, లింగమూర్తితో పాటు పలువురు పద్మశాలి కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. నూతనంగా నియమితులైన జడ్జిలను అభినందించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామోజీరావు మాకు స్ఫూర్తిదాయకం...

- క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీకు నిలువెత్తు రూపం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- రామోజీకి ఘన నివాళి అర్పించిన సంజయ్



**సిరిసిల్ల,జూన్08(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావులోని క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. చంద్రయాన్ సందర్భంగా వారితో గడిపిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. రామోజీరావు వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఏమన్నారంటే. ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని మరువలేం. చంద్రయాన్ ను విజయవంతంగా ప్రయోగించిన రోజు రామోజీ ఫిల్మ్ సిటీలోని రామోజీరావును దాదాపు 3 గంటలపాటు గడిపిన క్షణాలు ఇంకా నా కళ్ల ముందే మెదులుతున్నాయి. ఆయనను కలిసిన ప్రతిసారి జరిగే చర్చలు ఎంతగా ఆసక్తిగా ఉండేవి. ఆయనలోని నిజాయితీ, క్రమశిక్షణ, దూరద్రుష్టి, అనుకున్నది సాధించే వరకు మొండి పట్టుదలతో వ్యవహరించే తీరు నాకెప్పటికీ స్ఫూర్తిదాయకం. రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నా. రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధనలో ఈనాడు గ్రూపు సంస్థల మరింత ముందుండాలని కోరుకుంటున్నా. రామోజీ మనమధ్య లేకపోయినా ఆయన స్మృతులు, ఆశయాలు సజీవంగా ఉన్నాయి.

## ప్రతి హిందువు చేపట్టాల్సిన పుణ్యయాత్ర

- చార్ ధామ్ యాత్రకు బయలుదేరిన తొర్రూర్ భక్త బృందం



**తొరూర్ ప్రతినిధి, జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి హిందువు చేపట్టాల్సిన పుణ్యయాత్ర చార్ ధామ్ యాత్ర అని నర్కుటి అబ్బస్వామి పస్తం సాంబ అన్నారు. తొర్రూర్ పట్టణానికి చెందిన బేడ బుడగ జంగాల శివ భక్తుల బృందం చార్ ధామ్ యాత్రకు సంకల్పించుకుని, భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. నర్కుటి అబ్బ స్వామి, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ,తూర్పాటి శివగోపాల్,నర్కుటి మద్దయ్యల ఆధ్వర్యంలో ఆదివారం ఈ యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ లతో కూడిన చార్ ధామ్ యాత్ర ప్రతి ఒక్క హిందువు తప్పక చేయవలసిన పుణ్యయాత్ర అని ఉద్ఘాటించారు. శివయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. లోక కల్యాణం కోసం ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ యాత్ర ద్వారా హిందూ ధర్మ పరిరక్షణ,ఆధ్యాత్మిక వికాసం పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. భక్తిసాగరంలో ఈ పవిత్ర యాత్రలో తూర్పాటి పున్నం వెంకన్న, తూర్పాటి పద్మ,మిరియాల వెంకన్న,నర్కుటి లక్ష్మీపతి,తూర్పాటి శివగోపాల్, తూర్పాటి వెంకటమ్మ,తూర్పాటి శీను, తూర్పాటి ఉమాదేవి, కొండపల్లి నరసింహ, కొండపల్లి హేమలత, నర్కుటి మద్దయ్య,నర్కుటి స్వాతి, పస్తం సాంబ,పస్తం లక్ష్మీసార, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు పంపితే రేషన్ కార్డులు రద్దు చేయాలి

- తీన్మార్ మల్లన్న టీం నియోజకవర్గం ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్ డిమాండ్



**హుజురాబాద్, జూన్ 08(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని, అలా చేయని వారి రేషన్ కార్డులను రద్దు చేయాలని తీన్మార్ మల్లన్న టీం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కొంగంటి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్య విధానాలపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో ఇది ఒక భాగమని ఆయన పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం అమలులో ప్రభుత్వం కొంత వెనుకడుగు వేస్తోందని, దీనివల్ల పేద కుటుంబాలు కూడా తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు పంపిస్తున్నాయని రాజ్ కుమార్ అన్నారు. పక్కవారిని చూసి గొప్పలకు పోయి లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాల కోసమే అయితే, లక్షలు ఖర్చు చేసి ప్రైవేట్ స్కూళ్ళకు పిల్లలను పంపేవారు ఎలా పేదవారవుతారని ఆయన ప్రశ్నించారు. ప్రతి పిల్లవాడికి ప్రభుత్వ పథకాలు అందాలంటే గత ప్రభుత్వం చెప్పిన కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు కావాలని ఆయన కోరారు. ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, అందులో రేషన్ కార్డులు రద్దు చేయడం ఒక భాగమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం ద్వారా కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు తెలుస్తాయని చెప్పారు. బడిబాట, సమ్మర్ క్యాంపు వంటి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం, ఈ విషయంలో కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్ కార్డులు లేనప్పుడు, పేదలైన వారు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్ళకు ఎందుకు పంపిస్తున్నారని ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని, కాబట్టి ప్రజలు ప్రభుత్వానికి సహకరించి, అవసరమైతే ప్రశ్నించాలని సూచించారు. కేవలం "తూతూమంత్రంగా ప్రభుత్వ పాఠశాలలు చేర్పించండి" అని చెప్పి చేతులు దులుపుకోవడం కాకుండా, ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం దీనిపై ఒకసారి ఆలోచించాలని మల్లన్న టీం తరఫున డిమాండ్ చేస్తున్నామని కొంగంటి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు...

- దళారుల మాటలు నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దు
- లబ్ధిదారుల వద్ద ఇండ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట,జూన్08(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఏనామిది ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామానికి చెందిన కోల వెంకటేష్ కోల రవి కాంత్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆదివారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఫస్ట్ విడతలో రానివారు ఎవరు కూడా అధర్య పడవద్దని ఫస్ట్ విడతలో రాణి వారికి సెకండ్ విడతలో అవకాశం ఉంటదని సెకండ్ విడ్తలో రానివారికి మూడో విడతలో అవకాశం ఉంటుందని ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇండ్ల ఇచ్చే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ గా కొనసాగుతుందని రెండో విడత మూడో విడతల్లో జమ్మికుంట మండలానికి మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా జరుగుతుందని లబ్ధిదారులు ఎవరు కూడా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోద్దని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని దళారులు తమ పద్ధతిని మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర కుమార్ గ్రామ ఉపసర్పంచ్ కటకం ప్రదీప్ శ్రీపతి రాములు బాసాని సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ గూడా పరిధిలోని పలు కాలనీలను సందర్శించిన బీఆర్ఎస్ యువనేత మాణిక్

- కాలనీ వాసులతో ముచ్చటించిన మాణిక్ యాదవ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడా ప్రాంతంలో గల పలు కాలనీలను సందర్శించిన బీఆర్ఎస్ యువనాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్, కాలనీవాసులతో ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుగత పాలకుల అవినీతి వల్ల పటేల్ గూడాలో కాలనీల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ,ఎలక్ట్రిసిటీ,మిషన్ భగీరథ వాటర్ పేర్లతో కాలనీవాసుల దగ్గర అక్రమంగా డబ్బులు వసూలు చేయడం అనేది చాలా దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, 50-50 నిష్పత్తి వంటి అవకతవక పద్ధతులను పూర్తిగా నిరాకరించాలని సూచించారు. ప్రజలు తమ స్వంత డబ్బుతో అభివృద్ధి పనులు చేసుకుంటే ప్రజాప్రతినిధులు, పాలకులు పని చేయాల్సిన అవసరం ఏముంది? ప్రజలు ఓట్లు ఎవరికివ్వాలి? ఎందుకివ్వాలి? అనే ప్రశ్నను వినిపించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కాలనీ వాసులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సహకారం, పారదర్శకతతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది అని చెప్పారు.

# కార్మిక రాజ్యం కోసం పోరాడుదాం!


**● కార్మిక ఉద్యమాలను మరింతగా బలోపేతం చేద్దాం!! ● టియుసిఐ పెద్దపెల్లి జిల్లా మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం పిలుపు**








**గోదావరిఖని,జూన్08(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ (కామ్రేడ్ యు రాములు స్మారక ప్రాంగణం) లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, పెద్దపెల్లి జిల్లా మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభం కంటే ముందు పోచమ్మ గుడి వద్ద నుంచి ప్రెస్ క్లబ్ వరకు కార్మిక ప్రదర్శన కొనసాగింది. అనంతరం టి యు సి ఐ, రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ మహాసభ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ మహాసభలో ముఖ్య వక్తలుగా పాల్గొన్న టి యు సి ఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం పాల్గొని మాట్లాడుతూ దేశంలో నలభై మూడు కోట్ల మంది కార్మిక వర్గాన్ని కట్టు బాటిల్ గా చేసేందుకు మోడీ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తున్నది అందులో భాగంగానే కార్మిక చట్టాలను మార్చింది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై సైతం దాడిని కొనసాగిస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేదరికం నిరుద్యోగాన్ని ఆకలి చావులను మోడీ ప్రభుత్వం పెంచుతున్నది. రాజ్యాంగ సంస్థలను సైతం కుటిల బుద్ధితో నిర్వీర్యం చేస్తున్న వాస్తవాలను కార్మిక వర్గం అర్థం చేసుకోవాలి. కార్మిక రాజ్యం కోసం కార్మికులంతా పోరాడాలి. కార్మికోద్యమాలను మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది అని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసం ఇచ్చిన సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పరిపాలన అంటూ ఉత్తర కుమారుడిలా ప్రగల్భాల్ పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 73 కనీస వేతనాలు జీవోలను గెజిట్ చేయకుండా అడ్డుపడుతున్నాడు. గత ప్రభుత్వ విధానాలను నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తూ పరిశ్రమ అధిపతులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. వీటి పైన కార్మిక వర్గం మరింత చైతన్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు జరుగుతుంది. బూటకపు ఎన్కౌంటర్ల పేరిటా దేశంలో మారణ హోమాన్ని సృష్టిస్తున్నది. ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసి కనీసం శవాలను సైతం ఇవ్వకుండా అత్యంత హీనంగా వ్యవహరిస్తున్నారు. ఎన్కౌంటర్లు లేని ప్రజాస్వామిక తెలంగాణ కోసం కలలు కన్న తెలంగాణ సమాజం మరో దఫా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఇంకా టి యు సి ఐ, రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, మంచిర్యాల జిల్లా పార్టీ కార్యదర్శి జాడి దేవరాజ్ గుమ్మడి వెంకన్న పెండ్యాల రమేష్ గొల్లపల్లి చంద్రయ్య ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం మార్త రాములు, పుల్లూరి నాగభూషణం తూళ్ల శంకర్ కలవల రాయమల్లు బుషిపాక దేవయ్య, మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, జి నరేష్, కోడిపుంజుల లక్ష్మి, మాటేటి పోషం చిలక రాజు తీగుట్ల రాములు, పెండ్యాల ఓదెలు,తోపాటు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంపుతానని బెదిరించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**- వర్కింగ్ జర్నలిస్ట్ గండమాల రోశయ్య**

**కురవి, జూన్ 08(పి.సి.డబ్ల్యూ న్యూస్):**అకారణంగా బూతులు తిట్టుతూ దూసిస్తూ చంపుతానని బెదిరించిన బజ్జూరి భూపాల్ రెడ్డి పై కురవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వర్కింగ్ జర్నలిస్ట్ గండమాల రోశయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామ శివారు లో ఉన్న బోడుమట్టిని అక్రమంగా జెసిబి యంత్రం సహాయ ముతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని నమ్మదగిన వ్యక్తి సమాచారముతో అక్కడికి చేరుకొని జర్నలిస్ట్ విధుల్లో భాగంగా ఫోటోలు, వీడియోలు తీస్తుండగా అదే గ్రామానికి చెందిన బజ్జూరి భూపాల్ రెడ్డి అనే వ్యక్తి అకారణంగా నీవు వర్కింగ్ జర్నలిస్టు ఐతే ఏంట్రా..ఫోటోలు, వీడియోలు తీస్తే భయమేస్తుందా..,నా ఇష్టం వచ్చినట్లు మట్టిని తరలిస్తామని, నీ దిక్కున కాడ చెప్పుకోమంటు ఏం చేసుకుంటావో చేసుకో పొమ్మంటూ దురుసుగా వ్యవహరిస్తూ బూతులు తిట్టుతూ.., చేయి చేసుకున్నాడు. ఇంకోసారి ఇటువైపు కనిపిస్తే జెసిబి తో తొక్కేసి చంపేస్తానని బెదిరించాడని కురవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వర్కింగ్ జర్నలిస్ట్ గండమాల రోశయ్య తెలిపారు. పిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి భూపాల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# మాగంటి గోపినాథ్ మరణం పార్టీకి తీరని లోటు

**● బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్**



**బయ్యారం,జూన్ 08(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు.మాగంటి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా, ప్రజానేతగా, కేసిఆర్ నాయకత్వంలో ప్రజల్లో మంచి నాయకుడిగా పేరు సంపాదించారని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా పార్టీకి వినమ్రుడి గా ఉంటూ ప్రజా క్షేత్రంలో తనకై గుర్తింపు సంపాదించుకున్న గొప్ప నాయకుడు అంటూ మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకసంద్రమైన కుటుంబ సభ్యులకు,మిత్రులకు, అభిమానులకు,తాత గణేష్ తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఐక్యంగా కలిసి నడిస్తేనే గుర్తింపు

**● బీసీ కులగణనతో ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగుదల ● బీరంగూడలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి నీలం మధు ముదిరాజ్ శంకుస్థాపన**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐక్యమత్యంతో కలిసి ముందుకు నడిస్తేనే సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్పూర్ లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన తో మన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులంతా రాజకీయంగా బలపడాలని సూచించారు.ముదిరాజుల రాజకీయంగా ఎదిగేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా అన్ని వర్గాలు రాణించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, చంద్రకళ గోపాల్, సాధువు మల్లేష్, నాయకులు తలారి రాములు, యాదగిరి, మన్నే రవీందర్,రత్నాల దశరథ్, జ్ఞానేశ్వర్, జిత్తయ్య,శ్రీశైలం, మల్లేష్, పాండు, శివ, కిషోర్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సాయి చరణ్‌కు నివాళు లర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్లకొండ శ్రీనివాస్ కుమారుడు సాయి చరణ్ గత సంవత్సరం అనారోగ్య రీత్యా మరణించగా నేడు తన సంవత్సరికం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, దొమ్మటి భానుచందర్, మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత

**● నిన్న ఉదయం 5.45 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గచ్చిబౌలి లోని ఎ ఐ జి హాస్పిటల్ లో కన్నుమూశారు. గత కొన్ని రోలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. ఈ నెల ఐదవ తేదీన గురువారం సాయంత్రం తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్‌ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించారు. అప్పటి నుంచి హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా అపస్మారక స్థితి నుంచి ఆయన బయటపడలేదు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం కన్నుమూశారు. **మాగంటి గోపీనాథ్ ప్రస్థానం....** మాగంటి గోపీనాథ్ 2014, 2018, 2023 శాసనసభ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి వరుసగా గెలుపొందారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యవత అధ్యక్షుడిగా పనిచేసిన మాగంటి 2014 ఎన్నికల్లో టీడీపీ తరఫున బరిలోకి దిగారు. తన సమీప మజ్లిస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌పై 9 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో తొలిసారే విజయాన్ని రుచిచూశారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పీ విష్ణువర్ధన్‌రెడ్డిపై విజయం సాధించారు. గత ఎన్నికల్లోనూ మరోసారి జూబ్లీహిల్స్ నుంచే పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్‌పై గెలిచి హ్యాట్రిక్ సాధించారు. నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ తెలంగాణే శ్వాసగా పనిచేసే బీఆర్ఎస్ జెండాను రెపరెపలాడించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నగరంలో కీలక నేతగా ఎదిగారు.

# ముదిరాజుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**● పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**● అమీన్పూర్‌లో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని ముదిరాజుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ భవనం పనులకు ఆయన ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సేవా దృక్పథం ధైర్యానికి మారుపేరైన ముదిరాజులు తెలంగాణ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ముదిరాజుల కోసం సొంత నిధులచే సంక్షేమ సంఘ భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పటాన్చెరులోని ముదిరాజ్ భవన్ ను రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు. అమీన్పూర్ లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ నిర్మాణానికి సైతం త్వరలోనే నిధులు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ. ముదిరాజులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గము నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ముదిరాజులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బాలరాజు, ఉపేందర్, కృష్ణ, బిజీలీ రాజు, చదువుల మల్లేష్, రాములు, బాశెట్టి అశోక్, రాజేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శికి సన్మానం

**కాజీపేట జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట బాపూజీ నగర్ లో తేజోమయి మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాల కృష్ణ, సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయకుమార్ ఆధ్వర్య ంలో హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొత్త రవికి సంఘం యొక్క ముఖ్య సలహాదారులు శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం అధ్యక్షులు మర్యాల కృష్ణ మాట్లాడుతూ కొత్త రవి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎస్సి, ఎస్టీ వర్గాల కోసం నిరుపేదల కోసం ఎలాంటి ఫీజు లేకుండా కోర్టులో కేసులు వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పప్పుల గోవర్ధన్, సంఘం నాయకులు సిహెచ్ కొమ్మాలు, రాజమౌళి, సిరి లారెన్స్, మైలారం శంకర్, వెంకటేష్ బండి రామచందర్ లు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సాగిన వలిగొండ బొడ్రాయి పండుగ











- ఆకర్షణగా నిలిచిన గొర్రె పొట్టేళ్ల వాహనం
- బోనాలతో ఊరేగింపు

**తొర్రూరు వలిగొండ ప్రతినిధి, జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** భూదేవంత పీట ఆకాశమంత పందిరి వేసినట్లుగా అంగరంగ వైభవంగా వలిగొండ మండల కేంద్రంలో బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా బొడ్రాయికి జలాభిషేకం చేసిఆదివారం బోనాలతో వాహనంలో ప్రసాదాన్ని ఉంచి వాహనానికి రెండు గొర్రె పొట్టేళ్లను కట్టి ఊరేగింపు చేశారు. పురవీధుల గుండా గొర్రె పొట్టోళ్ల వాహనం ఆకర్షణగా నిలిచింది. గత సంవత్సరం వలిగొండ మండల కేంద్రంలో నూతన బొడ్రాయిని ఏర్పాటు చేశారని ఆ పండుగకు గాను మూడుసార్లు బోనాలతో పండుగలు నిర్వహించబడతాయని నిర్వాహకులు మైసొల్ల శేఖర్, మైసోళ్ల భరత్ లో తెలిపారు. ఈ పండుగ వలన గ్రామం మొత్తం సుఖశాంతులతో ఉండటమే కాకుండా పిల్లా పాపలు పాడిపంట వర్షాలు పడుతూ మొత్తం పండుగ వాతావరణంలో ఉంటుందన్నారు. ఈ బొడ్రాయి పండుగకి గ్రామంలోని వారు కాకుండా సుదూరంలో ఉన్న వారి కుటుంబాలు కూడా రావటం జరిగిందన్నారు. బొడ్రాయి పండుగ మూడవసారి జరిగిందని ఈ పండుగ అంగరంగ వైభవంగా కొనసాగిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. పూజారులు వేదమంత్రాలను ఉచ్చరించి బొడ్రాయి పండుగను నిర్వహించగా బొడ్రాయిని తిలకించేందుకు వందలాదిగా భక్తులు తరలివచ్చారు. బొడ్రాయి పండుగకు భారీగా తరలి వచ్చిన వారికి బోనాల పండుగలో సహకరించిన వారికి నిర్వాహకులకు మైసో ళ్ల శేఖర్, భరత్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చూసినవారికి చూసినంతగా అన్నట్లుగా బొడ్రాయి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అని పేర్కొన్నారు. వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముదిరాజు బిడ్డ వాకిటి శ్రీహరికి పట్టం

**- షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుడు రాయికల్ శ్రీనివాస్**



**షాద్ నగర్, జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** సర్పంచ్ స్థాయి నుండి మంత్రి స్థాయి వరకు ఎదిగిన ముదిరాజుల ముద్దుబిడ్డ మంత్రి వాకిటి శ్రీహరికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం రాయికల్ శ్రీనివాస్ హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ప్రాధాన్యతనిస్తూ ముఖ్యంగా ముదిరాజుల పట్ల ఎంతో గౌరవంగా మంత్రి పదవిని కేటాయించి వారికి గౌరవం ఇవ్వడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి ఎంతో మంచి ఆత్మీయ మిత్రులందరికీ కాంగ్రెస్ పార్టీలో ఒక గొప్ప కార్యకర్తగా ఎదిగి నేడు మంత్రి స్థాయికి ఎదిగిన ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి అని కొనియాడారు. శ్రీహరికి మంత్రి పదవి రావడం ముదిరాజు యావత్తు జాతిని గౌరవించడమేనని పేర్కొన్నారు. శ్రీహరిని మంత్రిని చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరఫున రాయికల్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేహశ్రీ మృతదేహానికి పూలమాలవేసి అంతిమయాత్రలో పాల్గొన్న సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**నెక్కొండ జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ కొమురయ్య కూతురు అస్వస్థతతో మరణించగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్,నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చేన్న కేశవులు, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి కొండల్ రెడ్డి,జక్కుల రాజు, కోల వెంకన్న,కత్తుల సురేందర్, కోల యాకన్న పాల్గొన్నారు.

## నూతన వధూవరును ఆశీర్వదించిన దొంతి



**నెక్కొండ జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బోల్లి కొండ గ్రామపంచాయతీలో ధరావత్ బిక్ష. బేబీ ల కుమార్తె కళ్యాణి -సుమన్ ల వివాహ వేడుకల్లో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండం రామానంద్,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,నెక్కొండ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, లావుడియా తిరుమల్,ఆవుల శ్రీనివాస్, బండి శివకుమార్,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, బోల్లికొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధ ర్, గ్రామ నాయకులు డప్పు వెంకన్న, భీష్మ చారి, రామచంద్ర మరియు మిగతా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు

**రామన్నపేట జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడు ముక్కామల దుర్గయ్య యాదవ్ కూతురి వివాహ నిశ్చితార్థ వేడుకల్లో రామన్నపేట టిఆర్ఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు టిఆర్ఎస్ నాయకులు పోషబోయిన మల్లేశం శ్రీనివాస్ గౌడ్ బొక్క మాధవరెడ్డి ముక్కామల సత్తయ్య యాదవ్ ఆవుల శ్రీధర్ యాదవ్ కర్రె శ్రీను తదితరులు పాల్గొన్నారు





## సీరోల్ మండలంలో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్

**మహబూబాబాద్, జూన్ 8 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కు శాసనసభ ఉప సభాపతిగా నియమతులైన సందర్భంగా బాణా సంచాలతో, డీజే పాటలతో సీరోల్ గ్రామ వీధి వీధిన ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కష్టం రుణం తీర్చుకుంటుందని పార్టీ కోసం కష్టపడితే ఏ విధమైన పదవులు అయినా వస్తాయని అందుకు నిదర్శనం నేనేనని, గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని డోర్నకల్ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధి బాటలో నడవబోతుందని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు, బుడిగం లక్ష్మీనారాయణ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నవ్య రోడ్డులో నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ముదిరాజ్ భవన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భవన్ ముదిరాజ్ సంఘానికి ఓ కేంద్ర బిందువుగా మారనుంది. వివిధ సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ భవన్ వేదికగా ఉపయోగపడనుంది. ఇది యువత అభివృద్ధికి, సంఘాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఒక ముఖ్యమైన మేళవింపు కేంద్రమవుతుందని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు.అలాగే, ఇక్రిసాట్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన మురుగన్ కలెక్షన్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొని యజమానులను అభినందించారు. యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. MDR యువసేన సభ్యుడు కాశీ వివాహ వేడుకకు హాజరై వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ గారు సమాజంతో తన బంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నారు.



## మృగశిర.. కిక్కిరిసిన చేపల మార్కెట్లు

- ఆస్తమా రోగులకు దివ్యౌషధం చేపలకు పెరిగిన డిమాండ్



**పరకాల, జూన్ 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆస్తమా రోగులకు దివ్యౌషధం చేపలు. దాంతో చేపలుపెరిగిన డిమాండ్.. రానే వచ్చింది మృగశిర కార్తె చేపల పండుగ. దీనికి తోడు ఆదివారం కూడా కలిసి వచ్చింది. ముఖ్యంగా తెలంగాణలో ముక్కలే ముద్ద దిగదు అన్నదానికి తోడైంది. దీంతో చేపల, నాన్ వెజ్ మార్కెట్లు కిక్కిరిసిపోయాయి. సంతలో సందు లేకుండా పోయింది .రోడ్లంతా జనాలతో నిండిపోయాయి. రాకపోకలకు అంతరాయాలు జరిగాయి. మొత్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంట్లో నాన్ వెజ్ లేకుండా వంటకాలు లేవు... ధరలు మాత్రం గత రేట్ల కంటే రెట్టింపు ధరలు పలుకుతున్నాయి అయినా ప్రజలు ఎక్కడ కూడా వెనకాడకుండా నాన్ వెజ్ ను కొనుగోలు చేశారు. కుటుంబాలు సంతోషంగా గడిపారు.. రైతులు మాత్రం తొలకరి పలకరింపు కోసం రైతన్నలు వేచి చూస్తున్నారు కానీ వాతావరణం మాత్రం ముఖం చాటు వేసింది... ఎండలు మండిపోతున్నాయి.. ఈరోజు నుంచైనా ఎండలు తగ్గి వాతావరణం చల్లబడిపోతుందానే రైతన్న ఆశలు ఉన్నాయి.మృగశిర కార్తె రోజు చేపలు ఎందుకు తినాలంటేమృగశిర కార్తె రోజు చాలా మంది చేపలు తింటుంటారు. దీని వెనుక ఎన్నో ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. పిల్లలు, వృద్ధులు ఉబ్బసం తదితర వ్యా ధులతో ఇబ్బందులు పడతారు. రోగ నిరోధక శక్తి కోసం చేపలు, నాటుకోళ్లను తింటారు. శాకాహారులు ఇంగువ, బెల్లం కలిపి ఉండలుగా చేసుకుని తింటే జీర్ణ వ్యవస్థ మెరుగుపడి రోగనిరోధకశక్తి పెరుగుతుంది. చేపల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి, ప్రొటీన్లు, ఐరన్, జింక్, అయోడిన్ వంటి లవణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి అందుకే మృగశిర కార్తిలో ఎక్కువగా చేపలు తింటుంటారు.మండుతున్న చేపల ధరలుమృగశిర కార్తె రావడంతో చాపలకు గిరాకీ పెరిగి ధరలకు రెక్కలు వచ్చాయి.రోజు అమ్మే రేటు కంటే రెట్టింపు ధరలుకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రజల జేబులకు చిల్లు పడక తప్పడం లేదు..ధరలు ఇలా ఉన్నాయికిలో చేపలు : బొచ్చ 200నుండి250రవ్వ 150 నుండి 200కోరమేను 300 నుంచి 350కొశల్ 350నుంచి 400పాంప్లెట్లు 100 నుండి 150డ్రెస్సింగ్ కేజీ 40రూలు.ఈ ధరలకు విక్రయిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరిగాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలపై రైతన్న ఆశలు....మృగశిర కార్తె రానే వచ్చింది. ప్రతి ఏటా జూన్ లో వచ్చేసింది రోహిణి కార్తెలో రోళు పగిలే ఎండల నుంచి చల్లటి వాతావరణం లోకి తీసుకెళ్లే శుభదినం కూడా నేటి నుంచి ప్రారంభం కానున్నది. రైతన్న లో ఆశలు చిగురిస్తున్నాయి తమ వ్యవసాయ పనులు సదును చేసుకోవడం రైతన్నల సిద్ధమవుతున్నారు. దున్నుడు చేసుకొని నారు వేసుకొని తమ వ్యవసాయ పనులు ప్రారంభించడం కోసం సిద్ధమవుతున్నారు. కానీ వాతావరణం మార్పు కనబడటం లేదు.. ఈరోజు నుంచైనా వాతావరణం చల్లబడి. తొలకరి జల్లుల కోసం రైతన్నలు వేచి చూస్తున్నారు.

# ఆలేరు నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్

**● అంటున్న ఆలేరు పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు ఏజాజ్**

**యాదాద్రి జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ జరిగింది అని ఓర్చుకోలేక 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధి మొన్న జూన్ ఆరో తారీఖున ఆయన జన్మదినం సందర్భంగా పిలిపించుకొని ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులను తీసుకొచ్చి నియోజకవర్గ ప్రజలకు పుట్టినరోజు కానుకగా ఒక్క 18 నెలలలోనే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సాధించారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏ నియోజకవర్గంలో నైనా మీరు చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్నందుకు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదు 10 ఏళ్లలో మీరు దోచుకున్న తెలంగాణ రాష్ట్ర సొమ్ము మొత్తం మీ నాయకుల దగ్గరనే ఉంది. మీలాగా జేబులు, ఫామ్ హౌస్ లో నింపుకోనికి అధికారంలోకి రాలేదు బంగారు తెలంగాణ అని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన మీ నాయకుడు కెసిఆర్ ఆయన బాటలో నడుస్తున్న మీరు మీవల్ల రాష్ట్రానికి గాని ఆలేరు నియోజకవర్గానికి గాని ఎలాంటి ఉపయోగం లేదు. మీతో కూడా ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. మీరు గత పది ఏళ్ల పాలనలో శిలాఫలకాలు వేయనీకే సరిపోయింది. మీరు అభివృద్ధి చేయడంలో ఫెయిలయ్యారు. మీలాగా ఎలక్షన్ల ముందు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్ పార్టీ నైజం కాదు. మా చరిత్రలోనే లేదు. ముమ్మాటికి మాది ప్రజా ప్రభుత్వం. ప్రజా



పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది. తప్పుడు జీవోలతో ప్రజలను గవర్నమెంట్ను తప్పుదోవ పట్టించిన మీరు మా నాయకుల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుంది. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం. జీవోలు సాంక్షన్ చేయించుకొని శిలాఫలకాలు వేపించి పనులు మొదలుపెట్టి పూర్తి చేసే వరకు ఊరుకునే ప్రభుత్వం కాదు మాది. 50 వేల ఓట్ల మెజారిటీతో మిమ్మల్ని ఓడగొట్టి ఇంట్లో కూర్చోపెట్టిన గాని మీకు బుద్ధి రాలేదు . రాబోవు ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకొని అభివృద్ధి వైపే ప్రజలు నిలబడి మీకు తగిన బుద్ధి చెబుతారు. గతంలో బహిరంగంగా మీరు మన నియోజకవర్గానికి తలాపున ఉన్న తపస్పల్లి రిజర్వాయర్ నుండి హరీష్ రావు తన నియోజకవర్గానికి మన నీళ్లు తీసుకుపోతున్నారని దద్దమ్మ లాగా సూర్యాపేట బహిరంగ సభలో బహిరంగంగా అందర ముందు ఒప్పుకొని హరీష్ రావుకు తన నియోజకవర్గంపై ఉన్న ప్రేమను చాటుకుంటే మీరు మన నియోజకవర్గం మీద ప్రేమ లేదని మీ నోటితోటి చాటి చెప్పారు. రానున్న మూడు సంవత్సరాలలో గంధ మల్ల రిజర్వాయర్ ను పూర్తి చేసి దాదాపు 50 లక్షల ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందించి ఆలేరు చరిత్రలోనే ఎప్పటికి చిరస్థాయి శాసనసభ్యులుగా బీర్ల ఐలయ్య నిలిచిపోవడం ఖాయం. ప్రజలు మీకు బుద్ధి చెప్పినా మీ వక్రబుద్ధి ఇంకా మార్చుకోలేక పోతున్నారు. మతిభ్రమించి మాట్లాడుతున్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని ప్రోత్సహించడం నేర్చుకోండి. మీకు చేతనైతే ప్రభుత్వాలకు సలహాలు ఇవ్వండి అంతేగాని మీరు చేయలేని పని మేము చేస్తున్నందుకు అక్కస్తో బురదజల్లే ప్రయత్నాలు చేస్తే రానున్న రోజులలో ప్రజలు మిమ్మల్ని ఊర్లలోకి కూడా రానివ్వకుండా తరిమి తరిమి పొలిమేరలలోనే నిలబెట్టి కొడతారు జాగ్రత్త. ఆలేరు నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులు ప్రజలకు తెలుసు ఎవరు చేస్తున్నారు ఎవరు మాటలతో సరిపెట్టుకున్నారు అని అది దృష్టిలో పెట్టుకొని ఇంకొకసారి ప్రజల ముందుకు వచ్చేటపుడు అన్ని విధాల ఆలోచించుకొని మాట్లాడాలని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఏజాజ్ అధ్యక్షత వహించారు.మరియు మండల అధ్యక్షులు కోంద్రోజు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగుముల సాగర్ రెడ్డి, బీజన భాస్కర్, చిలుకు కిష్టయ్య, జట్ట సిద్ధులు, ఎగిడి మల్లయ్య, ఎండి గౌస్, యూత్ నాయకులు ఊటుకూరు సురేష్,గాజుల దశరథ,దూడల రాజశేఖర్, కంసాని మహేష్, యూత్ అధ్యక్షులు బండపల్లి మహేష్, యూత్ ఉపాధ్యక్షులు అందే అఖిల్, చాడ రాజు, విద్యాసాగర్ రెడ్డి,బొంతపల్లి మధు, బాలు, మణికంఠ కరుణాకర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల గురించి అధికారులు ఆలోచించండి

**● ఎన్ని బడిబాట కార్యక్రమాలు చేపట్టినా కూడా ప్రయోజనం శూన్యం ● ప్రభుత్వం తరపున పొందే ఉచిత పథకాల వల్ల లబ్ధి పొందే కుటుంబాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలనే నిబంధన పెట్టాలి ● ఏ ప్రభుత్వ పథకం పొందాలన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల కుటుంబాలే అర్హులు అనే నిబంధన విధించాలి**

**యాదాద్రి జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచాలంటే ఒకే ఒక మార్గం. ఎన్ని బడిబాట కార్యక్రమాలు చేపట్టిన ప్రయోజనం శూన్యం.ప్రభుత్వం తరపున పొందే ఉచిత పథకాల వల్ల ఏ కుటుంబం అయితే లబ్ధి పొందుతుందో వారి పిల్లలు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చదవాలనే నిబంధన పెట్టాలి. ప్రభుత్వ పాఠశాలలో వారి పిల్లలు చదువని ఎడల ఉచిత పథకాలను తొలగిస్తామనే నిబంధన ప్రభుత్వం పెట్టాలి. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ఈ పథకాలను ఉపయోగించండి.వివిధ రకాలైన రెసిడెన్స్ స్కూల్ లను ఎత్తివేయండి. ఆ ఊరిలో ఉన్న పిల్లలు అదే ఊరిలో ఉన్నటువంటి పాఠశాలలో చదవాలనే ఒక నిబంధన పెట్టండి. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదివిన పిల్లలకు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వండి. మండలానికి ఒకటి రెండు హైస్కూళ్లను పూర్తిగా సెమీ రెసిడెన్షియల్ గా మార్చి నట్లయితే ప్రస్తుతమున్న వివిధ రకాలైన రెసిడెన్షియల్ స్కూల్స్ అవసరం లేదు. వేరు వేరు పేర్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయకండి. కస్తూరిబా పాఠశాలల్లో డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ ని మాత్రమే చదివే విధంగా చర్యలు గైకొనండి. ప్రస్తుతం కస్తూరిబా పాఠశాలలో చేరే విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థుల మాత్రమే తీసుకోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో బాలిక సంఖ్య దిగజారుతుంది. వివిధ రకాల పేర్లతో రెసిడెన్సి స్కూల్ లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడం తగ్గించండి. 1. క్లాస్ ఖాళీ కరో విధానాన్ని రద్దు చేయండి. చదవడం రాయడం వచ్చిన వాళ్లే రెండో తరగతి వెళ్లే విధంగా నిర్ణయించండి. 2. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వండి. 3. 1,2,3 తెలుగు హిందీ ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం కలిపి ఒకే పుస్తకంగా తయారు చేయండి. (పెద్దబాలశిక్షలాగా).4.) 75 శాతం హాజరు లేకుంటే పైతరగతికి అనుమతి లేదని చెప్పండి. 5. పాఠశాలల్లో ప్రవేశాలు కేవలం జూన్ నెలలో మాత్రమే జరగాలి. మార్పులు చేర్పులు కూడా అంతే జరగాలి.6. పనికిరాని లెక్కలు అడగకుండా విద్యార్థులకు బోధన కల్పించే అవకాశం ఉపాధ్యాయులకు కల్పించండి. 7. ఇచ్చిందే మళ్ళీ ఇచ్చిందే మళ్ళీ ఇచ్చి బోధనకు సమయం లేకుండా రిపోర్ట్ లు అడగకండి.8. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలంటే ఉపాధ్యాయుడికి స్వేచ్ఛనివ్వండి. 9. ఆకాశంలో లెక్కలు వేసి ప్రణాళికల రూపకల్పన చేసి ఇవి అనుసరిస్తే మంచి ఫలితాలు వస్తాయని అనుకోకండి. మండలాల వారీగా అనేక మంది ఉపాధ్యాయులతో చర్చించి అభిప్రాయాలు తీసుకొని మంచి విధానాన్ని రూపకల్పన చేయండి ఫలితాలు తప్పక వస్తాయి. ఐఎఎస్ లు రూపకల్పన చేస్తే స్థానిక పరిస్థితులకు అనుకూలంగా ఉండవు.10. విద్యా వ్యవస్థ మారాలంటే ఉపాధ్యాయుడి అభిప్రాయం ముఖ్యం.11. డైరీ రాయండి. వార్షిక ప్రణాళిక మాస ప్రణాళిక, కాలాంశ ప్రణాళిక అంటూ విద్యార్థులకు బోధించే సమయాన్ని తగ్గించకండి.12. పర్యవేక్షణ పెంచండి.13. ఉపయోగపడని శిక్షణను తగ్గించండి.14. నెలవారీ పేరెంట్స్ మీటింగ్ రద్దుచేసి మూడు నెలలకు ఒకసారి పెట్టండి.15. ఉపాధ్యాయులపై వచ్చే తల్లిదండ్రుల మరియు విద్యార్థుల కంప్లైంట్స్ కు అత్యుత్సాహం చూపించే మీడియా, నిజమా అబద్ధమో తెలియకుండానే కేసులు నమోదు చేసే వ్యవస్థ నుంచి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించండి.16. గల్లీ గల్లీకి ప్రైవేట్ పాఠశాలలు ఓపెన్ చేసే అవకాశాలు ఇస్తూ పోతుంటే ఎక్కడి పిల్లలు అక్కడ ఆగిపోతున్నారు. దూర ప్రాంతాల నుంచి కూడా తరలించబడుతున్నారు. ఉన్న పిల్లల్ని రకరకాల మేనేజ్మెంట్లలో పంచుకోవాల్సి వస్తుంది. బడిలో పిల్లలు లేరు పిల్లలు లేరు అంటే ఎక్కడ నుంచి వస్తారు. 17. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు కష్టపడి పిల్లల్లో నైపుణ్యాలు సాధింపజేస్తే ఆ ఎంట్రన్స్ ఈ ఎంట్రెన్స్ అని పెట్టి వేరే వేరే స్కూళ్లలో తరలించబడుతున్నారు. చివరికి ప్రభుత్వ బళ్ళల్లో ఉండేది కేవలం ప్రతిరోజు పాఠశాలకు రాకుండా ఎప్పుడో ఒకప్పుడు వచ్చే విద్యార్థులు మాత్రమే మిగులుతున్నారు. బడి అంటే ఏదో వెళ్ళామా వచ్చామా అనే విద్యార్థులే ఉంటున్నారు. వాళ్లతో ఉపాధ్యాయులు పడే ఇబ్బందులు మీరు వినాలి చూడాలి.18. యూనిఫామ్ ఇస్తారు. విద్యార్థులు వేసుకోరు చెబితే వినరు కొంచెం గట్టిగా అంటే ఏదో ఒకటి కల్పించుకొని తల్లిదండ్రులకు చెప్తారు. మీడియా వాళ్లకు చెపుతారు ఏం చేయాలో తెలియక మౌనంగా ఉపాధ్యాయులు ముందుకు సాగుతున్నారు.19.తల్లిదండ్రులు లే రకరకాల కటింగ్ చేసి పంపిస్తున్నారు.20. తల్లిదండ్రులే మోడల్ డ్రెస్సులు వేసి ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారు. అదేంటి అంటే ఈ ఒక్కరోజే లెండి అంటారు.21.ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో నేటి ఉపాధ్యాయుడు చేయాలనే ఆసక్తి ఉన్నాను ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో అటు ప్రభుత్వానికి ఇటు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మధ్యన నలిగిపోతూ మానసికంగా ఇబ్బంది పడుతూ బతుకుతున్నాడు.22. ఉపాధ్యాయ మిత్రులు ఎక్కడో ఒకటి తప్పిదం జరిగి ఉండవచ్చు కానీ దాన్ని బూచిగా చూపించి మొత్తం ఉపాధ్యాయ లోకాన్ని బద్నాం చేయకండి. 23.ఈ సమాజం బాగుపడాలంటే, మనుషుల్లో నైతిక విలువలు పెరగాలంటే, విద్యా విధానంలో సమూలనం మార్పులు జరగాలి, ఉపాధ్యాయులకు చిన్నచిన్న దండనల హక్కు ఉండాలి.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే సగటు ఉపాధ్యాయుల మనసులోని మాట ఇది. మేధావులు నాయకులు అందరు ఈ విషయం ప్రభుత్వ పెద్దలకు చేరే విధంగా చేయండి. అందరం ఏకం అయి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం.పల్లె బతుకుల్లో వెలుగులు నింపుదాం.

# బెల్టుషాపు వద్ద రచ్చ ..మహిళపై చెయ్యి చేసుకున్న ఫైర్ కానిస్టేబుల్

**యాదాద్రి జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఫైర్ కానిస్టేబుల్ కిరాణా షాప్ నిర్వహిస్తున్న మహిళలపై దాడి తీసి అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, అనాజిపురం గ్రామంలోని తన ఇంట్లో ఇరుకుల సంతోష్ లక్ష్మి అనే మహిళ కిరాణా షాపు నిర్వహిస్తుంది. శనివారం రాత్రి 10:30 సమయంలో అదే గ్రామానికి చెందిన మలిపెద్ది మహేందర్ రెడ్డి అనే ఫైర్ కానిస్టేబుల్ బీర్లు ఇవ్వాలని ఇంటి దగ్గరికి వెళ్లి గొడవ చేసాడు. రాత్రి సమయంలో డోర్లు తీయకపోయేసరికి, బూతులు తిడుతూ డోర్లను తన్నడం మొదలుపెట్టాడు. ఎవరు అని సదరు మహిళ అడగ్గా, బీర్లు ఇవ్వాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశాడు. ఈ సమయంలో ఇవ్వడం కుదరదని తెగేసి చెప్పినప్పటికీ బూతులు తిట్టాడు. డోర్ తీసి, బయటికి వచ్చి,ఇక్కడ నుండి వెళ్లిపోవాలని చెప్పడంతో ఆమెపై దాడికి తెగబడ్డాడు. నైటీలో ఉన్న మహిళపై దాడి చేసి, నైటీని చిప్పేసాడు. గొడవ చూసి భర్త బయటికి రాగా, దిక్కున చోట చెప్పుకో, నేను పోలీస్ ని, ఎప్పుడు వచ్చి అడిగిన, డోర్ తీయాలి, అడిగింది ఇవ్వాలి అని, మహిళ భర్త పై అక్కడ ఉన్న పెద్ద రాయి తీసుకుని దాడికి దిగాడు. గొడవ చూసిన ఇరువురు అక్కడికి చేరుకోగా అడిగిన వారిపై కూడా దాడికి దిగాడు. బాధితురాలు 100 డైల్ చేసి, పిర్యాదు చేసింది. ఆదివారం ఉదయం బాధితురాలు పోలీస్ స్టేషన్ చేరుకొని వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసింది. మోత్కూర్ ఫైర్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న, ఫైర్ కానిస్టేబుల్ మలిపెద్ది మహేందర్ రెడ్డి నా ఇంటికి అకారణంగా వచ్చి గొడవ చేసి, నాపై దాడి చేసి, వేసుకున్న డ్రెస్సులను చింపి, అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బాధితురాలు విలేకరులకు తెలిపారు.



# వివాహం ఒక పవిత్రమైన బంధం: ఎమ్మెల్యే డాక్టర్,మురళీ నాయక్..

**నెల్లికుదురు, 8(పిసిడబ్ల్యూ న్యూస్):** బంధాలనిటి కంటే విహాబంధం చాలా గొప్పనైనదని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. ఆదివారం నెల్లికుదురు మండల కేంద్రంలోని ఎం కె ఆర్ ఫంక్షన్ హాల్ నందు మహబూబాబాద్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న చిరంజీవి,శివ - చిరంజీవి,లక్ష్మీ ,సౌభాగ్యవతి డాక్టర్ ఉల్లాసిని ల వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివాహం ఒక పవిత్రమైన బంధం. ఈ కొత్త దాంపత్య జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు ఆనందంగా, సౌభాగ్యంగా జీవించాలని మనసారా కోరుకుంటున్నానని ,ఒక కుటుంబ వ్యవస్థ బలంగా 3ఉండాలి అంటే పరస్పర అవగాహన, ప్రేమ, గౌరవం ముఖ్యమైనవని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జిల్లా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్ నాయకులు గంకిడి ఎల్లారెడ్డి మండల నాయకులు పార్టీ కార్యకర్తలు, వధూవరులను ఆశీర్వదించారు.

## బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ

**- పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి**



**యాదాద్రి జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోని మాదాపూర్ లో గల శిల్పకళా వేదికలో అలయ్ బలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ("ప్రజల కథే నా ఆత్మకథ") బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి.

## మాదిగలకు మంత్రి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామన్నపేట నోముల చిరంజీవి**



**రామన్నపేట జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** మాదిగ ముద్దుబిడ్డ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు మాదిగలను గుర్తించి వారికి మంత్రి పదవి ఇవ్వడం చాలా సంతోషకరమని ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండలం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ అదేవిధంగా అట్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాదిగలకు హోం మంత్రి పదవి ఇచ్చినట్టు హోం మంత్రి పదవి ఇవ్వాలని తెలిపినారు

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఉచిత లేబర్ కార్డుల పంపిణీ



**కాజిపేట జూన్ 8(పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేటలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఉచిత లేబర్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి ఉచిత లేబర్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు లేబర్ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత ఏడాది నుంచి కాజీపేట లోని వివిధ కాలనీలో ఉచిత కార్డులు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, 62వ డివిజన్ అధ్యక్షులు అంజి, నాయకులు క్రాంతి భరత్, రాజేందర్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెంగళూరు తొక్కిసలాట.. కేఎస్‌సీఏ సెక్రటరీ, ట్రెజరర్ రాజీనామా




ఆర్‌సీబీ విజయోత్సవ వేడుక సందర్భంగా బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ ఘటనకు సంబంధించి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘంపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. కేఎస్‌సీఏ సెక్రటరీ, ట్రెజరర్ తమ పదవులకు రాజీనామా చేశారు.క్రికెట్ సంఘం కార్యదర్శి ఏ శంకర్, ట్రెజరర్ ఇ.జైరాం రాజీనామా సమర్పించారు. శుక్రవారం రాత్రి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడికి తమ రాజీనామా పత్రాలకు పంపినట్లు వారు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 'గత రెండు రోజులుగా జరిగిన ఊహించని, దురదృష్టకర సంఘటనల కారణంగా మా పాత్ర చాలా పరిమితం అయినప్పటికీ.. నైతిక బాధ్యతగా రాజీనామా చేశాం. నిన్న కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడికి రాజీనామా లేఖ పంపాము' అని వారు ఓ ప్రకటనలో వెల్లడించారు ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ అసోసియేషన, ఈవెంట్ మేనేజర్లపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనలో తమపై నమోదైన కేసును రద్దు చేయాలని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంస్థ (కేఎస్‌సీఏ) ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సంస్థ అధ్యక్షుడు రఘురామ్ భట్, కార్యదర్శి ఎ శంకర్, కోశాధికారి ఇ.ఎస్. జైరాం నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని అర్జీలో కోరారు. దీనిపై నిన్న మధ్యాహ్నం విచారణ జరిపిన హైకోర్టు.. వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులు, ప్రభుత్వానికి సూచించింది. అనంతరం తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 13వ తేదీకి వాయిదా వేసింది. విచారణకు సహకరించాలని, న్యాయస్థానం పరిధి దాటి ఎక్కడకు వెళ్లాలన్నా ముందస్తు అనుమతి తీసుకోవాలని అర్జీదారులకు న్యాయస్థానం సూచించింది.

# బెంగళూరు తొక్కిసలాట.. విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు



ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా బెంగళూరులో బుధవారం జరిగిన తొక్కిసలాట ఘటనతో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చిక్కుల్లో పడ్డారు. ఈ ఘటనకు బాధ్యుడిని చేస్తూ కోహ్లీపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. శివమొగ్గ జిల్లాకు చెందిన హెచ్ఎమ్ వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పోలీసు స్టేషన్ కోహ్లీపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే రిజిస్టరైన కేసులో భాగంగా ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ జట్టు విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు 18 ఏండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ కప్పును ముద్దాడింది. ఈ సందర్భంగా బుధవారం బెంగళూరులో ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయప డ్డారు.ట్రెండింగ్‌లో హ్యాష్‌ట్యాగ్. .ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడైన విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాద్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు %ఱ%నినిర్వహించిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట నెటిజన్లు విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు.పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. థియేటర్‌కు టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ రావడంతోనే తొక్కిసలాట జరిగిందని, పోలీసులు వద్దని వారించినా ఆయన కారులో పరేడ్ నిర్వహించారని ఆరోపిస్తూ ఆ హీరోను అరెస్ట్ చేశారు. ఇప్పుడు కోహ్లీని చూడటానికే లక్షలాది మంది చిన్నస్వామి స్టేడియానికి వచ్చారని, ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందారని అల్లు అర్జున్ అభిమానులు అంటున్నారు. మరి, తమ హీరోను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేసినట్టే, ఇప్పుడు కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కోహ్లీని కూడా అరెస్ట్ చేస్తుందా..? అని కామెంట్లతో హొరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.

# మా నాన్న నిరాశకు లోనయ్యారు: రోహిత్ శర్మ



**ముంబై:** కొద్దిరోజుల క్రితమే టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన భారత టెస్టు మాజీ సారథి రోహిత్ శర్మ.. తన నిర్ణయం అభిమానులతో పాటు తన తండ్రి(గురునాథ్ శర్మ)నీ నిరాశకు గురిచేసిందని అన్నాడు.పుజారా సతీమణి పూజ రాసిన 'ది డైరీ ఆఫ్ ఏ క్రికెటర్స్ వైఫ్' బుక్ లాంచింగ్ కార్యక్రమంలో పాల్గొన్న రోహిత్ మాట్లాడుతూ.. "మా నాన్న ఒక ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పని చేసేవారు. నా తల్లి లాగే తండ్రి కూడా ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన టెస్టులకు వీరాభిమాని.


# వ్యక్తిగత విభాగాల్లోనూ తప్పని నిరాశ

## స్టేజ్-3 ఆర్చరీ ప్రపంచకప్



**అంటాల్య (టర్కీ):** ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-3లో భారత ఆర్చర్ల వైఫల్య ప్రదర్శన కొనసాగుతున్నది. కాంపౌండ్, రికర్వ్ టీమ్ ఈవెంట్స్‌లో నిరాశపరిచిన మన ఆర్చర్లు.. కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలోనూ తేలిపోయారు. శుక్రవారం జరిగిన మహిళల కాంపౌండ్ వ్యక్తిగత క్వార్టర్స్‌లో మధుర ధమన్గోంకర్.. 152-159తో మెక్సికో ఆర్చర్ మరియన బెర్నల్ చేతిలో ఓడింది.వరల్డ్ చాంపియన్ అదితి స్వామి 147-152తో మెక్సికోకు చెందిన రెండో సీడ్ ఆండ్రియా బెక్రా గురి ముందు తేలిపోయింది. పురుషుల విభాగంలో 13వ సీడ్ రిషభ్.. 149-157తో ఫ్రాన్స్ విలుకాడు నికోలస్‌కు తలవంచాడు. ఒజాస్.. 157-161తో జేమ్స్ లుట్జ్ (అమెరికా) చేతిలో ఓడాడు. గత నెలలో షాంఘైలో ముగిసిన ప్రపంచకప్ స్టేజ్-2 పతకాల పట్టికలో రెండో స్థానంలో నిలిచిన భారత్.. అంటాల్యలో మాత్రం ఇంత వరకూ బోణీ కొట్టలేదు. ఈ నేపథ్యంలో శనివారం జరుగనున్న రికర్వ్ ఆర్చర్ల మీదే భారత్ ఆశలు పెట్టుకుంది.

# టెస్టు జట్టులోకి బ్రెవిస్ జింబాబ్వే టూర్‌కు ఎంపిక



**కేప్‌టౌన్:** టీ20 క్రికెట్‌లో తనదైన షాట్లతో అలరిస్తూ 'బేబీ ఏబీడీ'గా గుర్తింపు పొందుతున్న దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు బంపరాఫర్ ఇచ్చింది. త్వరలో ఆస్ట్రేలియాతో మొదలుకానున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ముగిసిన వెంటనే దక్షిణాఫ్రికా..జింబాబ్వేతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుండగా ఆ జట్టులో బ్రెవిస్‌కు చోటు కల్పించింది.టీ20 క్రికెట్‌లో తనదైన షాట్లతో అలరిస్తూ 'బేబీ ఏబీడీ'గా గుర్తింపు పొందుతున్న దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు బంపరాఫర్ ఇచ్చింది. జూన్ 28 నుంచి జరుగబోయే ఈ సిరీస్‌లో సీనియర్ ప్లేయ ర్లు మార్క్మ్,దక్షిణా ఫ్రికా సెలెక్టర్లు.. బ్రెవిస్‌తో పాటు లువాన్-డ్రి ప్రిటోరియస్‌కు చోటు కల్పించారు.

# గ్రాండ్ విటారాపై ప్రత్యేక స్కీం



**న్యూఢిల్లీ,** కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ కీలక నిర్ణయం తీసుకున్నది. పాత మాడల్ నుంచి కొత్త మాడల్‌కు అప్‌గ్రేడ్ అయ్యే కస్టమర్లను ఆకట్టుకోవడానికి ప్రత్యే ఫైనాన్స్ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీంతో మధ్యస్థాయి ఎస్‌యూవీ గ్రాండ్ విటారాకు అప్‌గ్రేడ్ అయ్యేవారికి రూ.9,999 ఈఎంఐతో రుణాలు మంజూరు చేస్తున్నది.ప్రస్తుతం స్టాండర్డ్ ఫైనాన్స్ స్కీంల కంటే 20 శాతం తక్కువకే ఈఎంఐని అందిస్తున్నట్టు మారుతి సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ తెలిపారు. ఐదేండ్లు లేదా 75 వేల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత ఈ కారును తిరిగి ఇచ్చే అవకాశం కొనుగోలుదారుడికి కల్పించింది. ఈ కారు రిటర్నులో వాహన ధరలో 50 శాతం తిరిగి చెల్లించనున్నది.

# అనధికార టెస్టులో కేఎల్ రాహుల్ సెంచరీ



నార్తాంప్టన్: ఇంగ్లండ్ లయన్స్‌తో ప్రారంభమైన రెండో అనధికార టెస్టులో.. ఇండియా ఏ బ్యాటర్ కేఎల్ రాహుల్ సెంచరీ నమోదు చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన రాహుల్ 151 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అతను 168 బంతుల్లో 116 రన్స్ చేసి నిష్క్రమించాడు. అనధికార టెస్టు తొలి మ్యాచ్‌కు దూరమైన రాహుల్.. రెండో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చేశాడు. అయితే వచ్చీరాగానే అతను సెంచరీతో కదంతొక్కడం విశేషం. ఆరంభంలో ఇండియన్ జట్టు రెండు వికెట్లను కోల్పోయింది. జైస్వాల్ 27 రన్స్ చేసి నిష్క్రమించాడు. అభిమన్యు ఈశ్వరన్ 11 రన్స్ చేసి ఔటయ్యాడు. అయితే మూడో వికెట్‌కు కరుణ్ నాయర్‌తో కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ ఇద్దరి మధ్య మూడో వికెట్ 86 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. తొలి అనధికార టెస్టులో అద్భుతమైన రీతిలో డబుల్ సెంచరీ చేసిన కరుణ్ నాయర్.. రెండో మ్యాచ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 71 బంతుల్లో 40 రన్స్ చేసి ఔటయ్యాడు.రెండో టెస్టు తొలి రోజు ఆటకు వర్షం అంతరాయం ఏర్పడింది. వాన వల్ల కొన్ని ఓవర్లు వేయలేదు. అయినా 83 ఓవర్ల ఆట ముగిసే వరకు ఇండియా ఏడు వికెట్ల నష్టానికి 319 రన్స్ చేసింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా రాహుల్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, ఓ సిక్సర్ ఉన్నాయి. ఇంగ్లండ్ సీనియర్ జట్టుతో జరగబోయే టెస్టు సిరీస్‌లో రాహుల్ కీలక ప్లేయర్‌గా మారనున్నాడు. సీనియర్లు రోహిత్ శర్మ, కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడంతో వారి స్థానాన్ని భర్తీ చేసే బాధ్యత రాహుల్‌పైనే ఉన్నది. భారత బ్యాటర్లలో జురెల్ 52 రన్స్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ మూడు, హిల్ రెండు వికెట్లు తీసుకున్నారు.

# చావ్లా రిటైర్మెంట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన భారత మాజీ స్పిన్నర్



ఢిల్లీ: వెటరన్ లెగ్ స్పిన్నర్ పియూష్ చావ్లా తన సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాల పాటు ఆటలో కొనసాగిన చావ్లా.. శుక్రవారం అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో స్పందిస్తూ.. 'రెండు దశాబ్దాల తర్వాత ఈ అందమైన ఆటకు వీడ్కోలు పలకాల్సిన సమయం వచ్చింది.నేను ఆట నుంచి వైదొలుగుతున్నా క్రికెట్ మాత్రం ఎప్పటికీ నాతోనే ఉంటుంది' అని అన్నాడు. త్వరలోనే కొత్త ప్రయాణం మొదలుపెడతానని చెప్పిన అతడు.. అదేంటన్నది మాత్రం స్పష్టం చేయలేదు. కాగా 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న చావ్లా.. భారత్ తరఫున మూడు టెస్టులు, 25 వన్డేలు, ఏడు టీ20లు ఆడి 43 వికెట్లు పడగొట్టాడు. జాతీయ జట్టులో పెద్దగా మెరవకపోయినా ఐపీఎల్‌లో మాత్రం చావ్లాది ప్రత్యేక స్థానం. ఈ లీగ్‌లో 192 మ్యాచ్‌లుఆడిన అతడు.. 192 వికెట్లు పడగొట్టాడు.

# కదంతొక్కిన సూచీలు.. సెన్సెక్స్ 746, నిఫ్టీ 252 పాయింట్ల లాభం



ముంబై, : దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను అరశాతం తగ్గిస్తూ రిజర్వుబ్యాంక్ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో జోష్ పెంచింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే అవకాశం ఉండటం, అలాగే మార్కెట్లో ద్రవ్యలభ్యతను పెంచడానికి నగదు నిల్వల నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా కొనుగోళ్లవైపు నడిపించాయి. తీవ్ర ఊగిసలాటల మధ్య ప్రారంభమైన సూచీలు ఆర్బీఐ నిర్ణయంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా పెరిగాయి. 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మళ్లీ 82 వేల పాయింట్ల మైలురాయిని అధిగమించినట్టు అయింది. ఇంట్రాడేలో 900 పాయింట్ల వరకు లాభపడిన సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 746.95 పాయింట్లు లాభపడి 82,188.99 పాయింట్ల వద్ద ముగిసింది. సూచీల్లో 2,278 షేర్లు లాభపడగా, 1,744 సూచీలు నష్టపోయాయి. 134 షేర్లు యథాతథంగా ఉన్నాయి.మళ్లీ 25 వేల పైకి నిఫ్టీ మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తిరిగి 25 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగిన నిఫ్టీ చివరకు 25,003 వద్ద ముగిసింది.బ్యాంకింగ్, వాహన రంగ షేర్లలో జోష్ అందరి అంచనాలకు వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వడ్డీరేట్లకు సంబంధించిన షేర్లలో జోష్ పెంచింది. వాహన, గృహ, ఇతర వ్యక్తిగత రుణాలపై ఈఎంఐల భారం తగ్గనున్నది. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన షేర్లు ఏడు శాతం వరకు లాభపడ్డాయి. వీటిలో గోద్రెజ్ ప్రాపర్టీస్ 6.75 శాతం, డీఎల్ఎఫ్ 6.61 శాతం, ఒబెరాయ్ రియల్టీ 6.41 శాతం, ప్రిస్టేజ్ ఎస్టేట్ ప్రాజెక్ట్ 5 శాతం, శోభ 4.72 శాతం, మాక్రోటెక్ డెవలపర్స్ 3.68 శాతం, సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా 3.02 శాతం, ఫోనిక్స్ మిల్స్ 2.31 శాతం, అనంత్ రాజ్ 1.20 శాతం, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ 1.19 శాతం చొప్పున పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్ షేరు 4.93 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు యాక్సిస్ బ్యాంక్ 3.15 శాతం, మారుతి 2.77 శాతం, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2.50 శాతం, బజాజ్‌ఫిన్‌సర్వ్ 2.36 శాతం, ఎటర్నల్ 2.10 శాతం, మహీంద్రా 2.02 శాతం, టాటా స్టీల్ 2.01 శాతం అధికమయ్యాయి.అలాగే టైటాన్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్లు ఒక్క శాతంకు పైగా పెరిగాయి.ఎస్బీఐ, నెస్లె, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, టీసీఎస్, ఐటీసీ, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటర్స్, ఏషియన్ పెయింట్స్, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.కానీ, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు మాత్రం నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ 4.74 శాతం, ఆర్థిక సేవలు 1.79 శాతం, మెటల్ 1.56 శాతం, ఆటో 1.50 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.38 శాతం చొప్పున పెరిగాయి.

# ఫీచర్ ఫోన్లలోనూ ఫోన్‌పే సేవలు



**న్యూఢిల్లీ:** ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ పేమెంట్ సేవలు అందించడానికి ఫోన్‌పే..తాజాగా జీఎస్‌పే ఐటీని కొనుగోలు చేసింది. ఈ నూతన టెక్నాలజీతో ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ ఆధారిత పేమెంట్ చెల్లింపులు జరుపుకోవడానికి వీలుంటుంది.ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ పేమెంట్ సేవలు అందించడానికి ఫోన్‌పే..తాజాగా జీఎస్‌పే ఐటీని కొనుగోలు చేసింది. ఈ నూతన టెక్నాలజీతో ఫీచర్ ఫోన్లలోనూ యూపీఐ ఆధారిత పేమెంట్ చెల్లింపులు జరుపుకోవడానికి వీలుంటుంది. యూపీఐ పేమెంట్ యాప్‌ను పొందుపరచనున్నట్టు పేర్కొంది.



# కరిగిపోయిన విదేశీ నిల్వలు

**ముంబై, :** గత కొన్ని వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు మళ్లీ కరిగిపోయాయి. మే 30తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 1.237 బిలియన్ డాలర్లు తరిగిపోయి 691.485 బిలియన్ డాలర్లకు తగ్గాయని రిజర్వుబ్యాంక్ తాజాగా వెల్లడించింది. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 1.952 మిలియన్ డాలర్లు తగ్గి 584.215 బిలియన్ డాలర్లకు తగ్గాయని పేర్కొంది.అలాగే పసిడి రిజర్వులు 723 మిలియన్ డాలర్లు ఎగబాకి 84.305 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది.

# పూరీ- విజయసేతుపతి చిత్రానికి విచిత్రమైన టైటిల్.. షూటింగ్ ఎప్పుడు అంటే.



కొన్నాళ్లుగా ఫ్లాపులతో సతమతం అవుతున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు టాలెంటెడ్ హీరో విజయ్ సేతుపతితో కలిసి ఓ ప్రాజెక్ట్ చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాను చాలా పకడ్బందీగా ఎలా అయినా హిట్టు కొట్టాలని గట్టిగానే ప్లాన్ చేసారు పూరీ జగన్నాథ్. కొద్ది రోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ ఉన్నాయి. ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టే వంటి హీరోయిన్లు నటించబోతున్నారు అంటూ వార్తలు రాగా, ఆ తర్వాత రాధికా ఆప్టే స్థానంలో నటి నివేదా థామస్ నటించనున్నట్టు ప్రచారం జరిగింది. వీటిపై ఇంతవరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక ఈ సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ , చెన్నైలలో లొకేషన్లను వెతుకుతున్నారట. ఈ సినిమా షూటింగ్ జూన్ చివరి వారంలో ప్రారంభమవుతుందని తెలుస్తుంది. విజయ్ సేతుపతి, దర్శకుడు పూరి జగన్నాథ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం కాగా, ఈ మూవీ హిట్ కావడం పూరీ జగన్నాథ్‌కి చాలా అవసరం. ఈ సినిమాపైనే పూరీ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం తేడా కొట్టి బెడిసి కొట్టినా కూడా పూరి జగన్నాథ్ కెరీర్ అంధకారంలో పడడం ఖాయం. అందుకే ఈ మూవీని ఒళ్లు దగ్గర పెట్టుకొని చిత్రీకరించనున్నాడు. పూరి జగన్నాథ్ తనదైన శైలిలో, ఓ సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తుంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కు తగ్గట్టుగా ఆయన పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేసినట్లు సమాచారం. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, ఇప్పటికే నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయినట్టు తెలుస్తుంది. తొలి షెడ్యూల్‌లో విజయ్ సేతుపతితో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొననున్నారు. ఈ సినిమాలో కన్నడ నటుడు దునియా కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్' అనే టైటిల్ ముందుగా అనుకున్నారు.. ఇప్పుడు 'భవతీ భిక్షాందేహి' అనే టైటిల్ పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. మూవీ టైటిల్ చూస్తుంటే బిచ్చగాడు మూవీ తరహాలో ఈ మూవీ ఉంటుందా అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్కంఠగా ఆది సాయికుమార్ 'శంబాల' టీజర్




టాలీవుడ్ యువ కథానాయకుడు ఆది సాయికుమార్ నటిస్తున్న తాజా చిత్రం 'శంబాల.. ఏ మిస్టిక్ వరల్డ్' యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సూపర్ నాచురల్ హారర్ థ్రిల్లర్‌లో అర్చన అయ్యర్, స్వాసిక్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి టీజర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ విశ్వంలో అంతుపట్టని రహస్యాలు ఎన్నో ఉన్నాయి. సైన్స్‌కు సమాధానందొరకనప్పుడువాటిని మూఢమ్మకం అంటుంది. అదే సమాధానం దొరికితే అదే తన గొప్పతనం అంటుంది అనే డైలాగ్‌తో ఈ టీజర్ స్టార్ట్ అవుతుంది. అనంతరం ఆకాశం నుంచి ఒక ఉల్క లాంటి రాయి కిందికి వచ్చి ఒక ఊరిలో పడుతుంది. అయితే అది పడిన తర్వాత నుంచి ఆ ఊరిలో ప్రజలు వింతగా ప్రవర్తిస్తుంటారు. అయితే దాని వెనుక ఉన్న రహస్యం ఏంటీ అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఆది సాయికుమార్ ఈ చిత్రంలో భౌగోళిక శాస్త్రవేత్తగా ఓ ఛాలెంజింగ్ పాత్రలో కనిపించనున్నారు.

# టాలీవుడ్ కష్టాలకు పరిష్కారం: ప్రత్యేక కమిటీ ఏర్పాటు




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు సంబంధించి టాలీవుడ్ ఇటీవల తరచుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సమస్యలను పరిష్కారించడానికి 30 మంది సభ్యులతో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా ప్రకటించింది. ఈ కమిటీలో నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల రంగాల నుంచి సభ్యులున్నారు. ఈ కమిటీకి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ కన్వీనర్‌గా ఉండనున్నట్లు తెలిపారు. నిర్మాతల విభాగం తరఫున దామోదర ప్రసాద్, దిల్ రాజు, ప్రసన్నకుమార్, సి.కల్యాణ్, రవికిషోర్, రవి శంకర్, నాగవంశీ, దానయ్య, స్వప్నదత్, సుప్రియ. సభ్యులు ఉండనున్నారు. గత నెల మే 30న విశాఖప ట్నంలో జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. ఈ కమిటీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న సమస్యలపై చర్చించి త్వరలోనే పరిష్కార మార్గాలను చూపనున్నట్లు తెలుస్తుంది

# కుబేర' డబ్బింగ్ షురూ చేసిన నాగార్జున





టాలీవుడ్ క్లాసిక్ చిత్రాల దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర . తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి కొత్త అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా విడుదలకు ఇంకా 13 రోజులే ఉండడంతో శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది చిత్రయూనిట్. మరోవైపు ఈ సినిమా డబ్బింగ్ పనులు జెట్‌స్పీడ్‌లో జరుగుతుండగా.. నాగార్జున తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ పనులను మొదలుపెట్టినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దీనికి సంబంధించిన ఒక పోస్ట్ ను కూడా విడుదల చేసింది. ఇందులో నాగార్జునతో పాటు డబ్బింగ్ స్టూడియోలో శేఖర్ కమ్ములఉన్నారు.

# 'శివయ్యా' డైలాగ్ ట్రోలింగ్‌పై స్పందించిన మంచు విష్ణు




మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప' ఈ నెల 27న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు కథానాయకుడు మంచు విష్ణు. ఇందులో భాగంగానే సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంటున్నాడు. అయితే రీసెంట్‌గా ఈ సినిమాలోని శివయ్య(%ాఅఝుఎఝు%) అనే డైలాగ్‌ను సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడంతో పాటు శ్రీవిష్ణు నటించిన సింగిల్ సినిమాలో కూడా వాడిన విషయం తెలిసిందే. దీనిపై సీరియస్ అయిన మంచు విష్ణు సింగిల్ చిత్రబృందంకి వార్నింగ్ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ప్రొడ్యూసర్ కౌన్సిల్‌కు లేఖ రాసి, ఆ డైలాగ్‌ను తీయించేశారని అప్పట్లో గుసగుసలు వినిపించాయి. అయితే ఈ వివాదంపై తాజాగా స్పందించాడు మంచు విష్ణు.'సింగిల్' సినిమాలో 'శివయ్యా' డైలాగ్‌ను అల్లు అరవింద్ ఎందుకు తీయించేశారు, మీరేమైనా చేశారా? అన్న ప్రశ్నకు మంచు విష్ణు సమాధానమిస్తూ, "నేను ప్రొడ్యూసర్ కౌన్సిల్‌కు ఒక లేఖ రాశాను. బయటి వాళ్ళందరూ మనల్ని విమర్శిం చేటప్పుడు.. లేకపోతే ఎగతాళి చేసేటప్పుడు మనమందరం ఒకటి అవ్వాలి. మనమందరం ఒకటిగా ఉండాలి. ఆ సినిమాలో ఒకటి నందమూరి బాలకృష్ణ గారిని ఇమిటేట్ చేసి ఎగతాళి చేశారు. అదే టైమ్ లో ఆయనకు పద్మ భూషణ్ అవార్డు వచ్చింది. ఒక్కరు కూడా ఆయనకు కంగ్రాట్స్ మెసేజ్ పెట్టలేదు కానీ, ఆయన కామెడీ అయితే చేశారు. అలాగే కన్నప్ప సినిమాలోని శివయ్య డైలాగ్‌పై కూడా ట్రోల్ చేశారు. ఇండస్ట్రీలో ఇది ఏమైనా కొత్త ట్రెండా..? ఒకవేళ కొత్త ట్రెండ్ అయితే చెప్పండి.. రేపు నా సినిమాలో కూడా ఇలానే పెట్టి తీస్తాను అప్పుడు నన్ను ఎవరైనా అడిగితే మాత్రం బావుండదు. అలాగే శివయ్య డైలాగ్ తీయమని నేను అరవింద్‌కి చెప్పలేదు. వాళ్లే తీసేశారు. వాళ్లు ఎందుకు తీశారో అరవింద్ గారినే అడగండంటూ మంచు విష్ణు చెప్పుకొ చ్చాడు. ఈ చిత్రం జూన్ 27న విడుదల కానున్న విషయం తెలిసిందే. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ వంటి స్టార్ హీరోలు ప్రత్యేక పాత్రల్లో కనిపించ నున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లు, టీజర్, పేక్షకులనువిశేషంగాఆకట్టుకున్నాయి.

# 2026-2027లో రానున్న ఆ రెండు సినిమాలపైనే అందరి దృష్టి..!



ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ చిత్రాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్నాయి. ప్రతి సినిమా కూడా రికార్డులని బ్రేక్ చేసేలా చిత్రీకరించబడుతుంది. అయితే పురాణేతిహాసం 'రామాయణం' ఆధారంగా 'దంగల్' ఫేం నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణం -1, రామాయణం -2 చిత్రాలపై అందరిలో చాలా ఆసక్తి నెలకొంది. అందుకు కారణం ఇందులో బిగ్గెస్ట్ స్టార్స్ నటిస్తుండడం. ఇందులో రావణాసురుడి పాత్ర పోషిస్తున్న యష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం విశేషం. దాదాపు ఈ చిత్రాలని రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తున్నట్టు టాక్. రావణాసురుడి పాత్ర ప్రేక్షకులకి పిచ్చెక్కించనుందని అంటున్నారు. ఇప్పటికే 70రోజుల పాటు రావణాసురుడి పాత్రపై చిత్రీకరణ సాగినట్టు వార్తలు రావడంతో రాముడు, లక్ష్మణుడు, సీతల పాత్రకి సంబంధించిన సన్నివేశాలు కూడా దాదాపు పూర్తైనట్టు తెలుస్తుంది. ఇక ఇందులో కునాల్ కపూర్ ఇంద్రదేవుని పాత్ర పోషిస్తున్నాడు. ఈ మధ్య రావణ్, ఇంద్ర దేవుని మధ్య పోరాటంకి సంబంధించిన సన్నివేశాలు కూడా చిత్రీకరించారు. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, సన్నీడియోల్ ఆంజనేయుడి పాత్రను పోషిస్తున్నారు. 2026 దీపావళికి తొలి భాగం రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. ఇక రెండో భాగం 2027లో విడుదల కానుంది. అయితే రామాయణంకి సంబంధించి అనేక సీరియల్స్, సినిమాలు వచ్చాయి. అయితే ఎన్నిసార్లు రామాయణం వచ్చిన ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ మాత్రం కాస్త తేడా కొట్టింది. ఈ సినిమాలో చేసిన తప్పులు నితీష్ చేయకుండా రామాయణం చిత్రాలని టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ అవెంజర్స్, అవతార్ రేంజులో తెరకెక్కించాలని అభిమా నులు కోరుకుంటున్నారు. రామాయణంలో ఎన్నో కథలు ఉంటాయి. ఒక్కొక్కరు ఒక్కో కథని బేస్ చేసుకొని సినిమాలు తీస్తుంటారు. ఇప్పుడు నితీష్ దేనిని బేస్ చేసుకొని సినిమాలు తీస్తున్నాడనేది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. రావణ- రాముడి పోరాటాలు, యుద్ధాలపైనా? ఏమోషన్స్ పైనా? అనేది తెలియాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

# పాత గుర్తులను చెరిపేస్తున్న సమంత.. తాజా వీడియోలో ఆ టాటూ మాయం..?



టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయం, నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. 'ఏ మాయ చేశావే' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయిన సామ్.. ఆ తర్వాత నాగచైతన్యతో ప్రేమలో పడింది. దాదాపు పదేళ్ల ప్రేమాయణం తర్వాత కుటుంబ సభ్యుల అంగీకారంతో వివాహ బంధంతో ఒక్కటైంది ఈ జంట. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయి ఫ్యాన్స్‌కు షాకిచ్చారు. ఆ తర్వాత ఎవరి పనుల్లో వారు బిజీ అయిపోయారు. నాగ చైతన్యతో విడాకుల అనంతరం పలు అనారోగ్య కారణాలతో సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకున్న సామ్.. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిపోయింది. వరుస పెట్టి సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేస్తోంది. అదే సమయంలో తన పాత జ్ఞాపకాలను కూడా ఒక్కొక్కటిగా చెరిపేస్తోంది. 'నథింగ్ టు హైడ్' అంటూ సామ్ షేర్ చేసిన తాజా వీడియో ప్రస్తుతం చర్చకు దారి తీస్తోంది. ఆమె తొలి సినిమా 'ఏ మాయ చేశావే' పేరులోని మొదటి అక్షరాలును మెడ వెనుక భాగంలో పచ్చబొట్టుగా వేయించుకున్న విషయం తెలిసిందే. అయితే, తాజా వీడియోలో ఆ టాటూ కనిపించలేదు. దీనిపై నెటిజన్లు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. '.. టాటూను సమంత తొలగించేశారా?' అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. అలా జరిగి ఉండకపోవచ్చని.. మేకప్‌తో అది కనిపించకుండా కవర్ చేసి ఉండొచ్చని మరికొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఈ టాటూ వ్యవహారం ప్రస్తుతం నెట్టింట హాట్‌టాపిక్‌గా మారింది.


# ఓజీ సెట్స్‌లో పవన్‌కల్యాణ్‌ను కలిసిన అర్జున్ దాస్.. ఫొటోలు వైరల్



షూటింగ్‌లో పాల్గొన్న అర్జున్ దాస్ తాజాగా పవన్ కళ్యాణ్‌తో దిగిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. పవన్‌కల్యాణ్ గారూ, మీతో కలిసి పనిచేయడం నాకు దక్కిన గొప్ప గౌరవం. మీతో పనిచేసిన ప్రతి రోజునూ నేను ఎప్పటికీ మర్చిపోలేను. మీరు ఎంత బిజీగా ఉన్నా, షూటింగ్ సమయంలో నా కోసం సమయం కేటాయించి నాతో మాట్లాడినందుకు ధన్యవాదాలు. మన సంభాషణలను నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. సర్, మీతో మళ్ళీ కలిసి పనిచేసే అవకాశం వస్తుందని ఆశిస్తున్నాను అంటూ అర్జున్ దాస్ ఈ ఫొటోలను ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ రాసుకొచ్చాడు. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. బాలీవుడ్ కథానాయకుడు ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా కనిపించనున్నారు. డీవీవీ బ్యానర్‌పై దానయ్య ఈ సినిమాను నిర్మిస్తున్నాడు

టాలీవుడ్ కథానాయకుడు పవన్‌కల్యాణ్ ఒకవైపు డిప్యూటీ సీఎంగా తన విధులు నిర్వర్తిస్తునే మరోవైపు సినిమాలపై కూడా ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నారు. సాధ్యమైనంత తొందరలో తన సినిమాలను పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నారు. ఇప్పటికే హరిహర వీరమల్లును విడుదలకు సిద్ధం చేసిన పవన్ ప్రస్తుతం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సినిమాను కూడా కంప్లీట్ చేసే పనిలో పడ్డాడు. ఇటీవల షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాలో తమిళ నటుడు అర్జున్ దాస్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ

# అల్లు అర్జున్-అట్లీ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా దీపికా పదుకొనే.!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిం దే. "పుష్ప 2: ది రూల్" తర్వాత అల్లు అర్జున్ చేయబోయే 22వ సినిమా ఇది. జవాన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ దర్శకత్వ ంలో రూపొందనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇది సైన్స్ ఫిక్షన్, యాక్షన్-ఫాంటసీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్క నుందని తెలుస్తోంది. సినిమాకు అందించడానికి ప్రము ఖ స్టూడియో లతో భాగస్వా మ్యం కుదుర్చు కున్నార ని సమాచా రం. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్.